నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
31 డిసెంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# ఒంగోలు ప్రజలెవ్వరూ అధైర్యపడొద్దు





ఒంగోలు, మేజర్‌న్యూస్: అధైర్యపడొద్దు, వచ్చేది మన ప్రభుత్వమే, లబ్ధిదారులందరికి టిడ్కో గృహాలను పంపిణీ చేస్తామని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ హామీ ఇచ్చారు. చింతల గ్రామం వద్ద నిర్మించిన టిడ్కో గృహాల సముదాయాన్ని శనివారం దామచర్ల సందర్శించారు. గృహ లబ్ధిదారులతో కలిసి అసంపూర్తిగా నిలిచిపోయిన గృహాల వద్ద లబ్ధిదారులతో సెల్ఫీ దిగారు. అనంతరం జరిగిన సభలో దామచర్ల మాట్లాడారు. పేదల సొంతింటి కల సాకారం చేయాలనే లక్ష్యంగా టిడిపి హాయంలో పెద్దయెత్తున టిడ్కో గృహాలను నిర్మించినట్లు తెలిపారు. వైసిపి నిర్లక్ష్య చర్యల వలన ఇప్పుడు ఎవ్వరికి పనిరాకుండా నిరుపయోగం నిలిచిపోయాయన్నారు. 4128 టిడ్కో గృహాల పెండింగ్ పనులను పూర్తి చేయకుండా లబ్ధిదారులను మోసం చేశారన్నారు. వైసిపి పాలనలో ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎమ్మెల్యే బాలినేని ఈ పాలన కాలంలో ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. మేయర్ గంగాడ సుజాత ఒంగోలు ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. అబద్దాలు చెప్పుకుంటూ కాలం వెల్లదీయడం తప్పా, ఎవ్వరికి ఉపయోగపడిన దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. వైసిపీ నేతల తీరును ఎవ్వరైనా ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం వైసిపీ గూండాలకు పరిపాటిగా మారిందన్నారు. ఎవ్వరూ అధైర్యపడొద్దు, వచ్చేది టిడిపి ప్రభుత్వమే, లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ళ పంపిణీ చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలంతా కలిసి జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి శ్రీను, కామేపల్లి శ్రీనివాసులు, సుబ్బారావు, కొటారి నాగేశ్వరరావు, టిడిపి మహిళా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు రావుల పద్మజ, రమాదేవి, సునీత, ఆళ్ల వెంకట రత్నం, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





వచ్చేది మన టిడిపి ప్రభుత్వమే

లబ్ధిదారులందరికీ టిడ్కో గృహాలు పంపిణీ చేస్తాం

వైసిపీ పాలనలో ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి శూన్యం

బాలినేని, మేయర్ ఒంగోలు ప్రజలకు ఏం చేశారో చెప్పాలి

మీ డ్రామాలను ఇక ఒంగోలు ప్రజలు నమ్మరు: ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ వెల్లడి

చింతల వద్ద సభ, టిడ్కో సముదాయాల వద్ద దామచర్ల సెల్ఫీ

## నవరత్నాలు నవ మోసాలయ్యాయి: నూకసాని



12 లో...

## జగన్ హామీల్లో 85 శాతం ఫెయిల్: గూడూరి



6 లో...

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి : కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే సాధారణ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై తక్షణమే దృష్టి సారించాలని కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగించే భవనాలకు చెందిన శాఖల అధికారులతో శనివారం ఆయన ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో సమీక్షించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఫర్నీచర్, పోలింగ్ గదిలోనూ, ఓటర్లు వరుసలో నిలబడే ఆ ప్రాంగణంలోనూ తగిన విధంగా విద్యుత్ సౌకర్యం - లైటింగ్, తాగునీరు, టాయిలెట్స్, వికలాంగుల కోసం ర్యాంపు సదుపాయాలపై ఆయన ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాలకు వినియోగిస్తున్న భవనాలలో పాఠశాలలు, కళాశాలలు, వ్యవసాయ, జిల్లా పరిషత్, ఆర్.డబ్ల్యు.ఎస్., మున్సిపల్, పంచాయతీరాజ్, వివిధ సంక్షేమ శాఖలకు చెందినవి ఉన్నందున ఎన్నికల సెక్టార్ ఆఫీసర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులు కూడా వీటిని తనిఖీ చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట

మిగతా 3లో



## వైకాపా దోపిడీ పాలనకు గుణపాఠం చెప్పాలి: ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో దోపిడీ పాలన చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని గిద్దలూరు టిడిపి ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా రాచర్ల మండలం ఆరవీటికోట గ్రామంలో పర్యటించిన అశోక్‌రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. అనంతరం గ్రామసభలో వారు మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో చంద్రబాబు గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంటే, నేడు జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని అందులో భాగంగానే గ్రామ పంచాయతీ ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా లేకుండా కాజేసి సర్పంచుల అధికారాలను



మిగతా 3లో

## అభివృద్ధే లక్ష్యంగా తెదేపా పాలన

చంద్రన్న ప్రభుత్వంలో పేదలందరికీ పక్కా ఇళ్ళు

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

అంబేద్కర్‌నగర్‌కు చెందిన 23 కుటుంబాలు టిడిపిలో చేరిక

పర్చూరు, మేజర్ న్యూస్: రానున్న తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి చంద్రన్న పాలనలో అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్ళు నిర్మించి వారి గౌరవాన్ని కాపాడుతామని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పర్చూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన 23 కుటుంబాలు గద్దె మోజేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి



మిగతా 3లో

## స్పందన తాత్కాలిక రద్దు: జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు ఎవరూ ఇతర ప్రాంతాలనుంచి కలెక్టరేట్ కి సోమవారం రావద్దని ఆయన సూచించారు. జిల్లా ప్రజలందరికీ 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. రాగద్వేషాలు, భేదాభిప్రాయాలకు అతీతంగా అందరూ ఐక్యంగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలతో ప్రజలు ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## 19వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శనివారం నాటికీ 19వ రోజుకుకొనసాగింది.శిబిరం వద్ద నుండి ర్యాలీగా గౌరవ వేతనం మాకొద్దు,కనీస వేతనం కావాలి,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి అనే నినాదాలు చేసుకుంటూ పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి కూర్చుని తమ నిరసనను తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ భట్టిప్రోలు మండల అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీ అయినటు వంటి, తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇస్తానన్న హామీని మాత్రమే అమలు చేయమని మాత్రమే మేము అడుగుతున్నామని,దానిని గురించి మాట్లాడకుండా, బలవంతంగా అంగన్వాడి సెంటర్ల తాళాల పగలగొట్టి సెంటర్లు నిర్వహించడం సరైనది కాదన్నారు. కావున తక్షణం ప్రభుత్వంతో మాట్లాడి మా సమస్యలు పరిష్కరి ంచే విధంగా కృషి చేయవలసిందిగా కోరుతూ పంచా యతీ సెక్రటరి కోట శ్రీనివాసరావుకు వినతి పత్రం ఇవ్వ డం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లెకోన,వెల్లటూరు సెక్టారు లీడర్లు సూర్యలక్ష్మి,గృ హలక్ష్మి,అంగన్వాడీ వర్కర్లు భద్రకాళి, వాణి,రత్నకుమారి హెల్పర్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో 30 కుటుంబాలు చేరిక



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: మండలంలోని జంపని గ్రామానికి చెందిన వైసిపి కి చెందిన పంచాయతీ వార్డు సభ్యుడు బండారు నాగరాజు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు శనివారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఉసా రాజేష్ ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు.జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. రాజకీయాలలో నీతి నియమాలకు కట్టుబడి పవన్ కళ్యాణ్ రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా పనిచేస్తున్నారన్నారు.పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి ఉసా రాజేష్ మాట్లాడుతూ జనసేన నేత పవన్ కళ్యాణ్ ఆశయాలు ఈ తరం రాజకీయాల్లో యువకుల్ని ఆకర్షిస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చావలి గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు,జిల్లా పార్టీ కార్యదర్శి చేబ్రోలు బోడియ్య,పార్టీ నాయకులు కల్వ గుప్త,మురళీకృష్ణ, తిరుపతిరావు, విజయలక్ష్మి,తిరుమల రావు,దాది సీతారామయ్య,దాసరి రమేష్,ఎలీషా,అలపాటి రాజేష్, వెలివెల ధర్మేంద్ర,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా జిల్లా పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు వద్దకు బయలుదేరి వెళ్లారు.

# కౌన్సిల్ సమావేశంలో కోరం కోసం తప్పని కష్టాలు





రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణ పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశాలు సంవత్సరం ముగుస్తున్న తీరు మారకపోవడం పట్టణ అభివృద్ధి పట్ల వారికున్న నిర్లక్ష్య ధోరణి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు ప్రతినెల చివరిలో రానున్న నెలలో చేయవలసిన అభివృద్ధి పనులను ఎజెండా రూపంలో పొందుపరిచి కౌన్సిల్ ముందు ఉంచి వాటిని ఆమోదించి తద్వారా పనులు ప్రారంభిస్తారు. అయితే రేపల్లె పురపాలక సంఘంలో మాత్రం ముందుగానే మినీ కౌన్సిల్ పేరుతో రూపొం దించిన ఎజెండాను ఆమోదించుకొని నామమాత్రంగా పురపాలక సమావేశం ప్రజలకు తెలిసే విధంగా కౌన్సిల్ సమావేశాన్ని ఉదయం 11 గంటలకని సమయం కేటాయించి కోరం సభ్యుల కోసం ఎదురుచూసే క్లిష్ట పరిస్థితులు కౌన్సిల్ ఉందంటే పాలకమండలి సభ్యులకు కౌన్సిల్ మీద ఎంత గౌరవం ఉందో తేటతల్లమవుతుంది శనివారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి చైర్పర్సన్ ఇద్దరు వైస్ చైర్మన్ ల తో పాటు 25 మంది కౌన్సిలర్లు ఇద్దరు కోఆప్షన్ సభ్యులు హాజరవాల్సి ఉండగా 13 మంది కౌన్సిలర్ లు మాత్రమే కౌన్సిల్ సమావేశానికి హాజరవ్వడం పాలకులకు పట్టణ అభివృద్ధి పై ఎంతటి విశ్వాసం ఉందో అర్థం అవు తుంది సమావేశం కూడా తూతూ మంత్రంగానే 13 నిమిషాలలో ముగించడం అందులోనూ 48 అంశా లను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశి విశ్వనాథ గుప్తా మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధి పరిచేందుకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కేంద్రం నిధులు రాష్ట్ర నిధులు కేటాయించడం పట్ల కౌన్సిల్ మొత్తం ఎంపీ మోపిదేవికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గుప్తా తెలిపారు. ఇటీవల నూతనంగా నిర్మించిన రాణి సత్రం గదులను ఒక్కో గదికి రోజుకు 500 రూపాయల అద్దె నిర్ణయిం చినట్లు అదేవిధంగా ఖాళీ స్థలాన్ని కూడా రోజుకు 1500 రూపాయలు అద్దె నిర్ణయించినట్లు తెలి పారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా రహదారుల నిమిత్తం ఒక కోటి 75 లక్షలు, డ్రైన్ లైన్ల నిమిత్తం 45 లక్షల పదకొండు వేలు, మంచినీటి సరఫరా నిమిత్తం 25 లక్షలు, నూతనంగా ఏర్పాటు చేసిన ఓల్డ్ టౌన్ అంకం చెట్టు వద్ద నుంచి మసీదు వరకు, అంకమ్మ చెట్టు వద్ద నుండి ఆరవపల్లి రోడ్డుకు మధ్య విద్యుత్ అలంకరణ నిమిత్తం 14 లక్షలు, ఆధునికరిస్తున్న అంబేద్కర్ పార్క్ నిమిత్తం ఐదు లక్షలు, మంచినీటి సమస్యను అధిగమించేందుకు చేతిపంపుల ఏర్పాటు నిమిత్తం లక్ష, రూపాయలను కేటాయిస్తున్నట్లు వైస్ చైర్మన్ తెలిపారు. వీటన్నిటిని ఆమోదిస్తున్నట్లు కౌన్సిల్ సభ్యులు హర్షద్వానాల ద్వారా తమ మద్దతు ను తెలిపారు.

**పెన్షన్లు నాలుగో తారీఖున అందిస్తాం**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పాదయాత్రలో భాగంగా వృద్ధాప్య,వితంతు పెన్షన్లను జనవరి నెల నుంచి 3000 రూపాయలకు పెంచి ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చటంలో భాగంగా ఒకటో తారీకున పంపిణీ చేయవలసిన పెన్షన్‌లు నాలుగవ తేదీన కృష్ణ థియేటర్ ఎదురు సందులో గల కళ్యాణమండపంలో ధన్యవా దాలు కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసి పెన్షన్లు అందజేస్తామని వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్త తెలిపారు ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు నియోజకవర్గం ఇంచార్జి ఈవూరి గణేష్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు,చైర్ పర్సన్ కట్టమంగ పాల్గొంటారని ఆయన తెలిపారు.

## హామీలను వెంటనే నెరవేర్చాలి: కంకణాల బాలమ్మ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని బీసీ సంక్షేమ సంఘం బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద 19 రోజుల నుంచి జరుగుతున్న అంగన్ వాడి కార్యకర్తల సమ్మె శిబిరాన్ని బీసీ సంక్షేమ సంఘం నేతలు శనివారం సందర్శించి వారికి మద్దతు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ సూచనల మేరకు అంగన్ వాడి కార్యకర్తలకు మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మారం రవికుమార్ మాట్లాడుతూ చిన్నారుల ఆలనా పాలనను చూసుకునే అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలకు జీతాలు పెంపుపై నిర్లక్ష్యం తగదన్నారు. వారి సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా న్యాయ సలహాదారుడు నటరాజన్ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల నిర్వహణపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించడంలో ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. పిల్లల పరయవేక్షణ బాధ్యతే ఎంతో భారమైందని పేర్కొన్నారు. ఆ భారానికి మించి ప్రతిదీ ఫోటో క్లిప్పింగ్లు పెట్టాలని, సమావేశాలకు, సర్వేలకు వారిని తిప్పుతూ వారి సమయం అంతా ఒత్తిడితో పని చేపించటం సరికాదన్నారు. యువజన పట్టణ అధ్యక్షుడు ఉప్పలదిన్నె గోపీనాథ్ మాట్లాడుతూ చిన్నారుల ఆటపాటలతో వారిని విద్య అభ్యాసంలో ప్రాథమికంగా అడుగులు వేయించడంలో అంగన్ వాడి కేంద్రాల నిర్వహణ ఎంతో అవసరమైనదని తెలిపారు. ఆ కేంద్రాలను నిర్వహించేటు వంటి కార్యకర్తల డిమాండ్లపై తక్షణం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమములో బీసీ సంక్షేమ సంఘం నేతలు మారం భాను తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల శాసనసభ సీటు ఓరుగంటి రెడ్లకు ఇవ్వాలి: కరుణాకర్ రెడ్డి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ ఓసి(రెడ్డి)సంక్షేమ సంఘం అధ్యక్షులు జి. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ బాపట్ల అసెంబ్లీ సీటును ఓరుగంటి రెడ్లకు రాజకీయ పార్టీలు కేటాయించాలి .ఏ పార్టీ అయితే ఓరుగంటి రెడ్లకు సీట్ ఇస్తుందో వారికే మా మద్దతు ఉంటుంది. ఓరుగంటి రెడ్లు 20 అసెంబ్లీ నియోజకవర్గాలు, 12 లోక్సభ స్థానాల పరిధిలో ఎన్నికల్లో గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. వీరిని రాజకీయ పార్టీలు గుర్తించి సముచిత స్థానం కల్పించాలి.రెడ్డి సంక్షేమం పై వివక్షత లేకుండా సంక్షేమంతో పాటు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెడ్డి సంఘం నాయకులతో కలిసి రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తున్నాం.బాపట్ల శాసనసభ స్థానం రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తున్నాం.గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 51 మంది ఎమ్మెల్యేలు గా గెలిచాం, కేవలం ఒక స్థానంలో మాత్రమే స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు న్యాయవాది కళ్ళం హరినాథరెడ్డి, బసవ పున్నారెడ్డి,బాపట్ల నియోజకవర్గ రెడ్డి సంఘం పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: అంగన్వాడి వర్కర్లు చేస్తున్న నిరసన కార్యక్రమం శనివారం నాటికీ 19వ రోజుకు చేరాయి. నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో చేస్తున్న నిరసన దీక్షలో భాగంగా శనివారం నిలబడి ఆందోళన వ్యక్తం చేశారు.తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించి,చెల్లించకపోవడం విచారకమన్నారు.ప్రభుత్వం తక్షణ స్పందించి అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ ప్రాజెక్ట్ లీడర్ బసవమ్మ, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులుగా అంకమరావు



రేపల్లె మేజర్ న్యూస్: రేపల్లె ఎన్ జి.ఓ అసోసియేషన్ బ్రాంచ్ అధ్యక్షులుగా అంకమ్మరావు ను శనివారం ఏకాగ్రేవంగా ఎన్నుకున్నారు. ఆర్ అండ్ బి శాఖలో క్లర్కుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా అంకమరావు మాట్లాడుతూ నా పై ఎంతో నమ్మకంతో అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాస రావు, కార్యదర్శి గంగాధరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నిరంతరం శ్రమిస్తానన్నారు. ఉద్యోగుల కు ఎలాంటి సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించడంలో ముందుంటానని ఆయన తెలిపారు. అధ్యక్షులుగా నియమితులైన అంకమ్మరావు ను రాంబాబు పార్వతీశ్వరరావు, ఎం.వి. రాఘవయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

## భూమిపై రైతుల హక్కులను కాపాడాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో భూమిపై రైతులకు ఉన్న హక్కులను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తున్నదని పలు రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షులు తాతా సాయిబాబు విమర్శించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ విపక్షాల విమర్శలను ఎదుర్కొనాలంటే 22ఏ ను రద్దు చేయాలని,రాష్ట్రంలోనే 32 లక్షల యకరాల భూముల కున్న చుక్కలను తొలగించాలని ఆయన అన్నారు. 1980లో అనేకమంది రైతులు ఆత్మహత్యలకు ప్రేరేపితమ య్యారన్నారు. భూములకున్న చుక్కలను రద్దుచేసి, భూములను రైతులకు రిజిస్టర్ చేసి,పాస్ పుస్తకాలు,టైటిల్ డీడ్లు,ఇచ్చి ఆ భూములపై రైతులకు సర్వహక్కులు కలిపించాలని,ఈ సందర్భంగా సాయి బాబు ప్రభుత్వాన్ని కోరాడు.

# కోడి కత్తి కేసులో కోర్టుకు జగన్ రావాలి, సాక్ష్యం చెప్పాలి: నీలం





**– వైసీపీ కుట్ర కోణంపై జనవరి 13న ఒంగోలులో సదస్సు**

**– కోడి కత్తి శీను తల్లి సావిత్రమ్మకు రూ.25వేల సామాజిక ఆర్థిక సాకారం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కోడి కత్తి కేసులో కోర్టు రావాలి, జగన్ సాక్షం చెప్పాలి జగన్ అనే అంశంపై జనవరి 13 వ తేదీన ఒంగోలు లో సదస్సు నిర్వహిస్తున్నాం దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ప్రకటించారు. శనివారం విజయవాడ లో ప్రెస్ క్లబ్ లో జరిగిన కోడి కత్తి కేసు ను జగన్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలనే అంశంపై జరిగిన సదస్సులో దళిత నేత నీలం నాగేంద్ర రావు మాట్లాడారు. విశాఖపట్నం ఎయిర్పోర్ట్ లాంజ్‌లో బాయ్‌గా పని చేసే ఎస్సీ యువకుడి చే కేక్ కట్ చేసే కత్తి తి జగన్ పై దాడి చేయించింది క వైసీపీ నాయుకులేనన్నారు. బొత్స సత్యనారాయణ బంధువులు ఈ దాడికి ప్రధాన ప్రేరకులు అన్నారు.5 సెంటిమిటర్లు మాత్రమే గాయం అయిన ఈ కేసు లో ఐపీసీ 324 సెక్షన్ వేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపాల్సిన కేసు మాత్రమే అని అన్నారు. కానీ జగన్ తృప్తి కోసం ఐపీసీ 307 హత్యయత్నం సెక్షన్ వేసారన్నారు. ఈ రాష్ట్రంలో తనకి న్యాయం జరగదని తన కేసు తెలంగాణ రాస్ట్రానికి మార్చాలని జగన్ డిమాండ్ చేసారన్నారు. సానుభూతి మరియు దళితుల ఓట్ల తో అధికారం లోకి వచ్చాక జగన్ ప్రధాన మంత్రి మోడీ సాకారం తో ఈ కేసులో జాతీయ భద్రత చట్టం కింద కేసు నమోదు చేయించి ఎన్ఐఎ కోర్టులో విచారణ జరుపుతున్నరన్నారు. వాస్తవాలు బయటకి వస్తాయని వైసీపీ ప్రభుత్వం జైలులోనే కోడి కత్తి శీనును నిర్మూలించడానికి కుట్ర చేసిందన్నారు.5 సంవత్సరాల రెండు నెలలు దాటినా కోడి కత్తి శీను కు బెయిల్ రాకుండా జగన్ ప్రభుత్వం కుంటి సాకులు చెబుతు బెయిల్ రాకుండా చేస్తుందన్నారు. కోడి కత్తి కేసులో కుట్ర కోణం లేదంటూ ఎన్ఐఎ కోర్టు వెల్లడించిన కోర్టు బెయిల్ ఇవ్వలేదన్నారు. ఈడి కేసుల్లో కోర్టు కు రాకుండా తప్పించుకు తిరుగుతున్న జగన్ కోడి కత్తి శీను కేసు లో కూడా సాక్షం చెప్పడానికి రావడం లేదన్నారు. నా ఎస్సీ ఎస్టీ బిసిలు అంటూ దళితులని జైలు పాలు చేస్తున్న జగన్ పాసిస్ట్ నైజాన్ని దళితులు గ్రహించాలన్నారు. ఇటీవల ఎమ్మార్పీఎస్ మరియు మాలలపై నమోదైన 19 కేసులను ఓటు బ్యాంక్ కోసం రద్దు చేయించిన జగన్ 20వ కేసుగా కోడి కత్తి శీను కేసు ను ఉపసంహరించుకోవాలన్నారు. దళితుల మేన మామనని చెప్పుకుంటూ క్రైస్తవుల ఆరాధ్య దైవంగా చలామణి అవుతు కోడి కత్తి శీనును క్షమించి కోర్టుకు వచ్చి సాక్షం చెప్పాలని జగన్‌ను నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. జనవరి 13వ తేదీన ఒంగోలులో కోర్టుకు రావాలి జగన్ సాక్షం చెప్పాలి జగన్ అనే అంశం పై సదస్సు నిర్వహిస్తున్నామని దళిత నేత నీలం నాగేంద్రరావు తెలిపారు.

ఈ సందర్భంగా కోడి కత్తి శీను తల్లి సావిత్రమ్మకు 25 వేల రూపాయల సామాజిక ఆర్థిక సాకారం నీలం నాగేంద్ర రావు అందించారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమం లో కోడి శీను తల్లి సావిత్రమ్మ, సోదరుడు, ఈ కేసును హై కోర్టులో వాదిస్తున్న న్యావాదులు సలీమ్, పిచ్చుకుల శ్రీనివాస్‌తో పాటు మాల మహా సభ నాయకులు మల్లెల వెంకట్రావు, మాల మహనాడు దార అంజయ్య, విసికె పార్టీ నాయుకురాలు జయసుధ, పేరూరి మురళికుమార్, హైదరాబాద్‌కు చెందిన నాయకులు బత్తుల రాంప్రసాద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పెరిపోగు వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు. కోడి కత్తి శీను తల్లి జనపల్లి సావిత్రమ్మకు 25 వేల రూపాయలు సామాజిక ఆర్థికసాయాన్ని నీలం నాగేంద్రరావు అందజేశారు.

## వైకాపా దోపిడీ పాలనకు గుణపాఠం చెప్పాలి: ముత్తుముల



**మొదటి పేజీ తరువాయి** నిర్వీర్యం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి భూ కబ్జాలు, పేదల భూములు ఆక్రమించటం, దోపిడీలు, దౌర్జన్యాలు, దాడులు చేయటమే వైసీపీ పాలకులకు పనిగా పెట్టుకున్నారని ఇలాంటి దుర్మార్గపు పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందాలంటే టీడీపీ జనసేనల ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కటికే యోగానంద్, మాజీ ఎంపీపీ సూర రామలక్ష్మమ్మ, ప్రధాన కార్యదర్శి యాసం లక్ష్మిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ షేక్ నాయబ్ రసూల్, పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సూర ఆదినారాయణరెడ్డి, గువ్వా పిచ్చయ్య, మాదా రామకృష్ణ, నిబ్బరగండ్ల రామచంద్రా రెడ్డి, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, పుల్లారెడ్డి, రాచర్ల మాజీ ఎంపీపీ రెడ్డి కాశిరెడ్డి, పార్లమెంట్ నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, యామా సంజయ్, కత్తి అనోజీరావు, దూదేకుల అల్లావలి, పాపిశెట్టి శ్రీనివాసులు, తలపాటి దివాకర్, పఠాన్ సనాఉల్లాఖాన్, సొంటం కళ్యాణ్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా తెదేపా పాలన

**మొదటి పేజీ తరువాయి** ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మాణమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. పేదల సొంతింటి కలను నిజం చేసే బాధ్యత తనదేనన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా చంద్రబాబు ఆదర్శవంతమైన పాలన సాగించారన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. నిబంధనల పేరుతో అర్హులైన అనేకమంది అర్హులకు ప్రభుత్వ పథకాలు దూరం చేశారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందించేలా మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం ఏర్పాటుకు భాగస్వాములై పనిచేయాలన్నారు. అరాచక పాలన ను సాగనంపేందుకు అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలన్నారు.

### వైసీపీ నుంచి 23 కుటుంబాలు చేరిక

పర్చూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన 23 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారిలో చక్రవర్తి, జి.ప్రేమయ్య, ఠాగూర్, సన్నీ, కళ్యాణ్, సాంద్ర సురేష్, సంజయ్, సందీప్, సుజన్, జ్ఞానయ్య, సంద్ర మరియదాసు, గద్దె మనోహర్, సాంద్రా అశోక్, సతీష్ కుమార్, రాజేష్, పి.నరసయ్య, సంతోష్, బన్నీ, వెంకట్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తంగేళ్ల మల్లికార్జునరావు, మక్కెన శేఖర్‌బాబు, రాంబాబు, మైనారిటీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రియాజ్ భాషా, టి.శివ, షేక్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# 2న దళిత, గిరిజన, క్రైస్తవ సంఘాల నేతలతో సమాలోచన సమావేశం

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జనవరి 2 వతేది మధ్యాన్నం 3గంటలకు ఒంగోలులోని అంబెద్కర్ భావన్‌లో దళిత, గిరిజన, క్రైస్తవ సంఘాల నాయకులతో కాంగ్రెస్ పార్టీ సమాలోచన సమావేశం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి తెలియజేశారు. శనివారం డిసీసీ కార్యాలయంలో డిసీసీ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. ఈ సమావేశానికి సిడబ్ల్యుసీ సభ్యులు కొప్పులరాజు, కేంద్రమాజీమంత్రి జేడీ శీలం, ఏఐసీసీ కార్యదర్శి డా సిరివెళ్ల ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సాకే శంకర్, పిసీసీ సమన్వయ కమిటీ సభ్యులు కొరివి వినయ్‌కుమార్ రాష్ట్ర నాయకులూ పాల్గొంటారని తెలిపారు. బీజేపి ప్రభుత్వం పేదలకు, దళిత, గిరిజన,బలహీన వర్గాలకు వ్యతిరేకమైన విధానాలను అమలుచేస్తున్నదని, ప్రజల మధ్యన విద్వేషాలను రగిలిస్తున్నదని,భారత రాజ్యాంగ స్ఫూర్తిని ,విలువలను నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగ వ్యవస్థలను బలహీపరుస్తున్నదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు ఏర్పాటు చేసి మొదటగా ప్రకాశం జిల్లాలో సమాలోచలు జరపాలని నిర్ణయించి మొదటి దశలో జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ ప్రకాశం నుండి శ్రీకాకుళం జిల్లా వరకూ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఈ సమాలోచనల్లో భాగస్వాములు కావాలని, ప్రకాశం జిల్లాలో జరుగుతున్న సమావేశానికి దళిత, గిరిజన,క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జునరావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మోషే, రాష్ట్ర నాయకులూ రంగనాయకులు, రాజశేఖర్, రసూల్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి : కలెక్టర్

**మొదటిపేజీ తరువాయి** శాశ్వత ప్రాతిపదికన వీటిని ఏర్పాటు చేసేందుకు బడ్జెట్ అంచనాలను కూడా ఈ నివేదికలో పొందుపరచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ విధమైన ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి జనవరి 3వ తేదీన లేఖ రాస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, మార్కెటింగ్ ఏ.డి. ఉపేంద్ర, డి.ఈ.ఓ. వి.ఎస్. సుబ్బారావు, ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, జిల్లా బి.సి సంక్షేమ అధికారి అంజల, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్., అటవీ శాఖ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగ సూపరిండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య విద్యా నికేతన్ విద్యార్థుల సేవా గుణం

**శివం శరణాలయంకు దుప్పట్లు పంపిణీ**

ఒంగోలు, మేజర్‌న్యూస్: అన్నవరప్పాడు రెండో లైన్లోని శ్రీ సూర్య విద్యానికేతన్ 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు హింది అధ్యాపకురాలైన శ్రీమతి శారదా రాణి ఆధ్వర్యంలో రెండు అనాధాశ్రమాలకు సహాయం చేశారని పాఠశాల కరస్పాండెంట్ శ్రీరామాల వెంకటరామిరెడ్డి తెలిపారు అన్నవరప్పాడులోని శివం శరణాలయంకు దుప్పట్లు, పండ్లు బిస్కెట్లు, మాస్కులు అందజేశారు. మంగమూరు రోడ్డులోని విశ్వక్సేన ఫౌండేషన్‌లో ఉన్న వృద్ధులకు బియ్యం కందిపప్పు నూనె పండ్లు బిస్కెట్లు మరియు మాస్కులను అందజేశారు విద్యార్థిని విద్యార్థులు అక్కడ నివసిస్తున్న వారితో మాట్లాడినప్పుడు వారు ఇక్కడికి రావడానికి ఏర్పడిన పరిస్థితులను తెలుసుకొని చలించిపోయారు. ఇంత సహాయం చేసిన విద్యార్థిని విద్యార్థులకు వారు కృతజ్ఞత తెలిపారు విద్యార్థిని విద్యార్థులకు సమాజంలో అనాధాశ్రమంలో ఉన్న వారి అవసరాలను గుర్తించడమే గాక వారికి సహాయం చేయాలని మంచి మనసు ఉన్నందుకు వారిని ప్రిన్సిపాల్ బిఎస్సార్ శాస్త్రి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు. ఈసేవ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, శివం ఫౌండేషన్ నిర్వాహకులు గొల్లపూడి శ్రీహరి, మారెళ్ళ సుబ్బారావు, సూర్యశ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ బిఎస్ఆర్ శాస్త్రి, ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జి ఐల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్‌లో సెక్యూరిటీ, పారిశుద్ధ్య కార్మికులకు రాయితీ వర్తింపచేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: యంఓయు నిబంధనల ప్రకారం జిజిహెచ్‌లో సెక్యూరిటీ సానిటరీ స్టాఫ్‌కు అన్ని రకాల రాయితీలు వర్తింప చెయ్యాలని, ఈ మేరకు యాజమాన్యంతో సంప్రదించి సమగ్ర వివరాలతో రావాలని ఎఐజియల్‌ఇ యాజమాన్యాన్ని జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.భగవాన్ నాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్, సియస్‌ఆర్‌యంఓ బి.తిరుమల రావు సూచించారు. లేబర్ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుల సంక్షేమలో కార్మికులతో జిజిహెచ్‌లో ప్రతేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సూపరింటెండెంట్ డా.భగవాన్ నాయక్, సియస్‌ఆర్‌యంఓ డా.బి.తిరుమల రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ప్రభాకర్ రావు, డెప్యూటీ సూపరింటెండెంట్ డా.బాలాజీ నాయక్, సభ్యులు బెంజిమెన్, కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేతనాలు, సౌకర్యాలు, సంబంధించి పలు సమస్యలని సిబ్బంది సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. ఐడి కార్డ్స్, యూనిఫాం, హెల్త్ సర్వీసెస్ సకాలంలో అందించాలని సూపరింటెండెంట్ యాజమాన్యానికి సూచించారు. గతంలో పలు మార్లు సానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది సంక్షేమం కోసం పలు సమావేశాలు నిర్వహించామని, లేబర్ అధికారులతో పలు సమావేశాలు నిర్వహించామని సూపరింటెండెంట్ డా.భగవాన్ నాయక్ తెలిపారు. కార్మిక సంఘాలు, అధికారులు అడిగిన సమాచారం అందిస్తున్నామని, ఎజిఐఎల్‌ఇ యాజమాన్యందే పూర్తి బాధ్యత అని సమావేశంలో స్పష్టం చేశారు.

## హద్దులు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఎస్ఐ



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: సంతోషాన్ని విషాదంగా మార్చుకోవద్దని యర్రగొండపాలెం ఎస్సై ఎంవి రాజేష్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర ఆహ్వాన వేడుకల సందర్భంగా డిసెంబర్ 31న యువకులు తప్పనిసరిగా పోలీసుల నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగి రాత్రి 11 దాటాక రహదారులపై బైకు నడపటం, గుంపులుగా సంచరించడం, నైట్ పార్టీలు అంటు హద్దు మీరితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ రోజు పోలీసుల ప్రత్యేక గస్తీ ఉంటుందని చెప్పారు.

# నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుదాం: జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. మద్యం సేవించి వాహనాలను నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఉపేక్షించ బోము అని పత్రికా సమావేశంలో తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఆకతాయి పనులకు పాల్పడకుండా, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకుండా వ్యవహరించాల న్నారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయవద్దని, బైక్ ల సైలెన్సర్ లు తీసివేసి రణగొణ ధ్వనులను సృష్టిస్తూ వాహనాలను నడిపినా, మద్యం సేవించి వాహనాలను నడిపిన సదరు వాహనాలను సీజ్ చేసి వాహన చోదకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. గుంపులు, గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే వారిని ఉపేక్షించబోమన్నారు. బాణాసంచా కాల్చడం, పరిమితికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగాలలో చేరాలంటే ఇబ్బం దులు ఎదురవుతాయని గ్రహించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి నమోదైన కేసులతో నూతన సంవత్స రంలో అడుగు పెడతారో (లేదా) నూతన సంతోషంతో కొత్తగా ఎంచుకున్న ఆశయాలను ఛేదించాలనే లక్ష్యం తో నూతన సంవత్సరంలో అడుగుపెడతారో అనేది దృష్టిలో ఉంచుకొని యువత శాంతియుత వాతావర ణంలో వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్పీ సూచిం చారు. జిల్లా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడు తూ 2023 వ సంవత్సరం డిసెంబర్ 31 శనివారం రాత్రి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాల న్నారు. ముఖ్యమైన కూడళ్ళలో పికెట్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గత గణాంకాలను పరిశీలిస్తే డిసెంబర్ 31 రాత్రి ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది కనుక విస్తృతంగా డ్రంక్ %డ% డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, మద్యం మత్తులో ఎవరైనా వాహనాలు నడిపినా, బైక్ ల సైలెన్సర్ లు తీసివేసి రణగొణ ధ్వనులను సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలు నడిపినా, అతివేగంగా వాహనాలను నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చెయ్యాలన్నారు. మైనర్లు వాహనాలను నడిపితే ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకొని వాహన యజమానిని, మైనర్ ల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వ హించాలన్నారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బంది కలిగించకుండా చర్యలు తీసుకో వాలన్నారు. వైన్ షాప్ లు, బార్ లు, రెస్టారెంట్లు, ఇతర దుకాణాలు, హొటళ్ళు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# ముఖ్యమంత్రి జగన్ నిర్లక్ష్య ధోరణి విడనాడాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ డిమాండ్ చేశారు .శనివారం ఏఐటీయూసీ, సిఐ టియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న దీక్షలకు జనసేనపార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత19 రోజులుగా అంగన్వాడీలను వేదింపులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మహిళలు పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇసుక, మద్యం మాఫియాల ద్వారా కోట్లు కొల్లగొట్టిన రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించక పోవటం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణకు మించి వేతనాలు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలను మోసం చేశారని విమర్శించారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు జరిగే పోరాటాలకు మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న అంగన్వాడీల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేవరకు అంగన్వాడీలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చక్రి, అసోసియేషన్ నాయకులు జి. నాగమల్లేశ్వరమ్మ, కనకదుర్గ, అరుణశ్రీ, వాణి, సునీత,దేవమణి ఎఐటియుసి నాయకులు పి. నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్‌రావుకి నివాళులర్పించిన బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు దశాబ్దాలకు పైగా విలువైన సేవ లను అందించిన విశ్రాంత గణిత శాస్త్ర విభాగా ధ్యక్షులు డా. నాగళ్ల ప్రభాకరరావు శనివారం మధ్యా హ్నం హైదరాబాద్ లో పరమపదించారు అని తెలియ జేశారు బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ఎందరో విద్యార్థుల భవిష్యత్తులకు వెలుగు బాటలు వేసి, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గణితశాస్త్ర విభాగ పురోభివృద్ధికి అహర్నిశలూ కృషి చేసి,గణిత శాస్త్ర విభాగానికి ఒక ప్రత్యేక స్థానాన్ని సము పార్జించటం లో ఆయన చేసిన సేవ మరువలేనిదని గణిత శాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ కె.వి.యల్. యన్. ఆచార్యులు తెలియ జేస్తూ ఆయన ఆత్మ కు శాంతిని చేకూ ర్చాలని భగవం తుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ డాక్టర్ నాగళ్ల ప్రభాకరరావు అందరికీ ఆదర్శప్రాయు లని,బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ లో ఆయన పనిచేసి నప్పుడు అనేక హొదా లలో అందించినటువంటి సేవలు మరువలేనివ ని అన్నారు. ఈ సందర్భంగా గణి త అధ్యాపకులు డా. పావులూరి విజయసారధి, డా. తన్నీరు శ్రీనివాసరావు, నాళం కరుణాకర్ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుం టూ,ఆయన మరణం గణితశాస్త్ర కుటుంబానికి తీరని లోటని తమ సంతాపాన్ని తెలియచేసారు. గణితశాస్త్ర అధ్యాపకులు డా. నాగళ్ళ ప్రభాకరరావు కి తమ నివాళులు సమర్పిం చారు.బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరి మానం నాగేశ్వర రావు, మరియు ఇతర గవర్నింగ్ బాడీ సభ్యులందరూ డా.నాగళ్ల ప్రభాకర్ రావు మరణం పట్ల ఆయన కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సాను భూతిని,సంతాపాన్ని తెలియజేశారు.

# రోబోటిక్స్ ఆవిష్కరణ అంశంపై వన్డే జాతీయస్థాయి వర్క్‌షాప్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసా య ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు వ్యవసా యంలో రోబోటిక్స్ ఆవిష్కరణ అనే అంశంపై ఒకరోజు జాతీయ వర్క్ షాప్ డాక్టర్ ఏ మనీ డీన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఏఎన్జీఆర్ఏయు గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సి ఆర్ మెహతా డైరెక్టర్ జాతీయా వ్యవసాయ ఇంజనీరింగ్ పరిశోధనా స్థానం భోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు డాక్టర్ జి కరుణాసాగర్ డీన్ వ్యవసాయం ఆచార్య ఎన్ జి రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ గుంటూరు వారు విశిష్ట అతిథిగా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ మనీ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల లో కూలీల లభ్యత ప్రధాన సమస్యగా ఉందని దీనిని అధిగమించటానికి వ్యవసాయంలో అన్ని రకాల పనులకు విత్తనం విత్తుట,కలుపు తీయుట, పురుగుమందుల పిచికారి, పంటకోత, మట్టిలో రసాయనాలు మరియు తేమ గుర్తించుటకు ఆధునిక రోబోటిక్ యంత్రాల అవసరం చాలా ఉందని అన్నారు జి. కరుణా సాగర్ డీన్ మాట్లా డుతూ వ్యవసాయంలో ఆధునిక రోబోటిక్ యంత్రాలు రావడానికి వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది శాస్త్రవేత్తలు పరిశోధన విద్యార్థులు కృషి చేయా లన్నారు.ఈ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ వ్యవసాయ పనులకు అవసరమైన రోబోటిక్ యంత్రాలపై పరిశోధన ఇటీవల కాలంలో మొదలైం దని అందుకు అనుగుణంగా కళాశాలలో వ్యవసా యంలో రోబోటిక్స్ ఆవిష్కరణ అనే అంశంపై ఈరోజు వర్క్ షాప్ నిర్వహించటం జరిగిందన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ సి ఆర్ మెహతా డైరెక్టర్ జాతీయ వ్యవసా య ఇంజనీరింగ్ పరిశోధన విభాగం భోపాల్, డాక్టర్ ఈ శ్రీనివాసరెడ్డి డీన్ ఇంజనీరింగ్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు,డాక్టర్ ఐ శ్రీనివాస్ ప్రధాన శాస్త్రవేత్త వ్యవసాయ యాంత్రీకరణ జాతీయ మెట్ట పరిశోధన కేంద్రం హైదరాబాద్, డాక్టర్ బి ఎం నాం దేడ్ డైరెక్టర్ దక్షిణ భారత దేశ వ్యవసాయ పరికరాల శిక్షణ పరీక్షణా కేంద్రం అనంతపురం, కార్యక్రమానికి హాజరైన బోధన సిబ్బందికి శాస్త్రవేత్తలకు పరిశోధనా విద్యార్థులకు ప్రస్తుత వ్యవసాయంలో ఉపయోగించే రోబోటిక్ పరికరాలపై అవగాహన తరగతులు నిర్వహి ంచారు. ఆఖరిగా వ్యవసాయంలో ఉపయో గించే రోబోటిక్ యంత్ర పరికరాలపై పరిశోధన ఏ విధముగా ముందుకెళ్లాలి అనే అంశంపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ యాంత్రీకరణ విభాగము వారు అభివృద్ధి చేసిన రోబోటిక్ యంత్ర పరికరాలను అందరికీ చూపించటం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ విభాగ అధిపతి డాక్టర్ సి రమణ వ్యవసాయ యాంత్రీకరణ విభాగ బోధన సిబ్బంది డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి, డాక్టర్ బి హరిబా బు,డాక్టర్ జి వీరప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ బి రాజ్ కిరణ్, డాక్టర్ ఎం మాధవ, డాక్టర్ లావణ్య, డాక్టర్ కృపావతి,డాక్టర్ విష్ణువర్ధన్, ఆర్ గణేష్ బాబు, ఇంజనీర్ రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రోపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల విద్యా వనరుల కేంద్రంలో కర్లపాలెం మండల శాఖాధికారిణి ఎన్. విజయశ్రీ 2024 నూతన సంవత్సర ఎస్టీయూ క్యాలెండర్, డైరీ, గోడ పత్రికలను శనివారం ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ పాఠశాల ల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను అందించాలన్నారు.కార్యదర్శి ఓ. శ్రీనివాసరావు మాట్లాడు తూ మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల ముం దుండి ఎస్టీయూ పోరాడుతుందన్నారు.11వ పీ.ఆర్.సి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధి కారి బి. సు బ్బారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి. వెంకటే శ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగరాజు, సీనియర్ నాయకులు కె. బుజ్జిబాబు, ఆర్. అప్పారావు, బి. శ్రీని వాసరావు, ఏ. సంగీత బాబు, డి. ఆదినారాయణ, వి. శ్రీనివాసరావు, పీ డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తుపాను బాధితులకు సరుకులు పంపిణీ



కర్లపాలెం, మేజర్ న్యూస్.మిచాంగ్ తుఫాను ప్రభావంతో కర్లపాలెం దండుబాటు రోడ్డులోని గృహాల మధ్య వర్షపు నీరు భారీగా నిలవడంతో ఇబ్బందిగా మారిన కుటుం బాలకు తెలుగుదేశం పార్టీ మేమున్నామని భరోసా ఇస్తూ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సుమారుగా 15 కుటుంబాల వారికి నిత్యవసర సరుకుల ను తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ సహకారంతో సయ్యద్ రఫీ , వార్డ్ నెంబర్ షేక్ కరీమున్ పంపిణీ చేశారు.

## గిద్దలూరులో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పిడతలరమేష్ రెడ్డి డిసెంబర్ 30 2023న రాష్ట్ర అధ్యక్షురాలను కలసి గిద్దలూరు నియోజకవర్గ సమస్యలు వివరించెను. గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో మాజీ, ప్రస్తుతం పని చూస్తున్న ఆర్మీ సైనికులు కనీసం 20వేలు కుటుంబాలు కలవు. వారి కోసం రెండు సైన్యలు యూనియన్లు పనిచేస్తున్నాయి. మోడీ ప్రభుత్వం 100 సైనిక్ పాఠశాలలకు అవకాశం బడ్జెట్లో కల్పించింది. కబట్టి గిద్దలూరులో కేంద్ర విశ్వవిద్యాలయాన్ని లేదా ఆర్మీ స్కూల్, సైనిక స్కూల్లో కానీ ఏర్పటు చేయానికి కేంద్ర దృష్టికి తీసికెళ్లి గిద్దలూరు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి అధ్యక్షులను కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ విజయ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవ పాడు ఎంపీడీఓగా ఎన్.విజయ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై ఉలవపాడుకు వచ్చారు.

## నాటు సారాయి తయారీ శిబిరాలపై విస్తృత దాడులు




నగరం, మేజర్‌న్యూస్: బాపట్ల అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఇబి పరిధిలోని నిజాంపట్నం మండల ంలో తమ సిబ్బందితో కలసి నాటుసారాయి తయారీ శిబిరాలపై విస్తృత దాడులు నిర్వహించామని స్థానిక ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ దేవర శ్రీనివాసరావు తెలిపారు. శనివారం దిండి పంచాయితీ శివారు ఏమినే నివారిపాలెం రొయ్యల ఫ్యాక్టరీ వెనుక నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉన్న 600 లీటర్ల బెల్లం ఊట, పొయ్యి కనుగొని ధ్వంసం చేశామన్నారు. అలాగే చెరుకుపల్లి మండలం, పొన్నపల్లి గ్రామానికి చెందిన డి. దుర్గారావు నాటుసారాయి అమ్ముతుండగా అతని వద్ద గల 5 లీటర్ల సాటుసారాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ దాడుల్లో సిఐ దేవర శ్రీనివాస రావుతోపాటు ఎస్ఐ రవికుమార్, సిబ్బంది వున్నారు.

## అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సేవలు ఇతరులకు అప్పగిస్తే ఉపేక్షించేది లేదు



నగరం, మేజర్‌న్యూస్: మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయ ఉద్యోగులకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల విధులను బదలాయించ వద్దని, తమ సేవలు ఇతరులకు అప్పగిస్తే ఉపేక్షించేది లేదని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ సిఐటియు నాయకులు పలువురు హెచ్చరించారు. శనివారం యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మండల తహశీల్దారు కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మె 19వ రోజుకు చేరింది. రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల విషయంలో అబద్దాలు ప్రచారం చేయడం మానుకోవాలని, తమ సమస్య పరిష్కార మయ్యేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం మండల తహశీల్దారు ఎం. ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రత్నకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజ్యలక్ష్మి, కృష్ణకుమారి, జ్యోతి, నళిని ఇతర వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా విధులు నిర్వహించని ఇద్దరు వాలంటీర్లు తొలగింపు

**◆ఒకరు ఇంటిల్లిపాది సంక్షేమం ఫలాలు పొందగా**

**◆మరొకరు ప్రైవేటు జాబ్‌చేసుకుంటూ నెలలో ఒక్కరోజే దర్శనం**

నగరం, మేజర్‌న్యూస్: విధుల నిర్వహణ సక్రమంగా నిర్వహించుటలో విఫలమైన ఇరువురు వాలంటీర్లను తమ విధుల నుంచి తొలగిస్తూ మండల పరిషత్ అభి వృద్ధి అధికారి ఎంకె చక్రపాణిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక మండల పరిధిలోని కొలగానివారిపాలెం వాలంటీరు మల్లోలు శరాబంధిరాజు, అద్దంకివారిపాలెం వాలంటీరు కొండవీటి ఫణీంద్రలను ఈ నెల 29వ తేదీ నుంచి విధుల నుంచి తొలగించినందున ఆయా పంచాయితీల కార్యదర్శులు వీరిని సిఎఫ్ఎంఎస్ పోర్టల్ నుంచి తొలగించాల్సిందిగా ఆదేశించారు. అత్యంత సమాచారం మేరకు వాలంటీరుగా పనిచేస్తున్న మల్లోలు శరాబంధి రాజు వాలంటీరుగా పనిచేస్తూ తన ఇంట్లోవున్న సభ్యుల ందరికీ ఏదోఒక ప్రభుత్వం సంక్షేమ పథకం వర్తింప జేసుకున్నాడు. వీరికి అర్హత లేకపోయినా అతని తోపాటుగా తల్లి, భార్యకు వికలాంగుల పెన్షన్ మంజూ రు చేయించుకున్నాడు. ఇతని తండ్రికి కల్లు గీత కార్మిక పెన్షన్, తన ఇద్దరు కుమారులకు అమ్మ ఒడి వర్తింపజేసుకున్నారని గ్రామస్తులు ఆరోపించారు. మరో వాలం టీరు కొండవీటి ఫణీంద్ర వేరే ప్రైవేటుగా ఉద్యోగం చేసికొంటూ నెలలో ఒక్కరోజు వచ్చి అందరినీ ఒక్కచేటకే చేర్చి పెన్షన్లు పంపిణీచేస్తాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎవరైనా లబ్దిదారు తనకు ఏదైనా ప్రభుత్వ సంక్షే మ పథకం అమలుకు చర్యలు తీసుకునేందుకు కన్పిం చడంటూ గ్రామస్తులు తమ నిస్సహాయతను వ్యక్తం చేశారు.

# కోన కి టికెట్ ఇస్తే పార్టీకి రాజీనామా చేస్తాం: గోవాతోటి సురేఖ

### నమ్ముకున్న నాయకుల్ని నట్టేట ముంచిన ఘనత కోన ది. దోచుకోవడమే తప్ప అభివృద్ధి ఎక్కడ?



పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల స్థానిక శాసన సభ్యులు కోనా రఘుపతికిరాబోవు ఎన్నికల్లో బాపట్ల వైసీపీ టికెట్ అధిష్టానం కేటాయిస్తే పిట్టల వానిపాలెం మండలం జడ్పిటిసి సభ్యురాలైన గోవతోటి సురేఖ పిట్టల వాని పాలెం మండలంలోని దళితులు,రెడ్డి సామాజిక వర్గం రాజీనామాలకు సిద్ధంగా ఉన్నామని సురేఖ ఏక కంఠంతో తెలిపారు. అభివృద్ధి గురించి కోనా రఘుపతి దగ్గరకు ఎన్ని సార్లు వెళ్లిన చూద్దాం చేద్దాం అంటూ అతి తెలివి ప్రదర్శించకండి అంటూ మమ్మల్ని అనేక సార్లు అవమానించారు.గోవతోటి సురేఖ కోన రఘుపతి ధ్వజమెత్తారు మండలంలోని ఆర్%&%బి గెస్ట్ హౌస్ నందు విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దళితుల పట్ల ద్వేషం మాత్రమే కోనా రఘుపతి కి ఉంది అన్నారు. బాపట్ల నియోజకవర్గ స్థాయి లో అన్ని సామాజిక వర్గాలలో కోనా మీద వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంది. మేము వైసీపీ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలం. కోనా రఘుపతి కి మరల బాపట్ల టికెట్ కేటాయిస్తే మొదటగా ఓడి పోయేది బాపట్ల. ఆయనకు కాకుండా రెడ్డి సామాజిక వర్గానికి టికెట్ ఇస్తే తప్పకుండా బాపట్ల లో వైసీపీ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల కోరిక మేరకు కాకుండా వైసీపీ అధిష్టానం మొండిగా ప్రవర్తించి కోనకు పట్టం కడితే సహకరించేది లేదు అని సురేఖ కోనాకు సవాల్ విసిరారు. దళితులను కించపరిచే విధంగా శాసనసభ్యులు కోన రఘుపతి మాట్లాడం సిగ్గు చేటు ఇప్పటి నాయకుని పని తీరు బాపట్ల ను భ్రష్టు పట్టించింది అన్నారు. అవినీతితో కీర్తి పతాకాలు సాధించిన మన ఎమ్మెల్యే ఒక్క కోనా రఘుపతి అన్నారు. పారద ర్శక పాలన అంటూ ప్రయివేటు పాలన సాగించారని దుయ్యబట్టారు. అభివృద్ధి అంటూ ప్రజలను కేవలం మభ్య పెట్టారన్నారు. నమ్ముకున్న నాయకులను నట్టేట్లో ముంచిన ఘనత కోనా కె దక్కుతుంది అన్నారు. ఇప్పటికన్న అధిష్టానం టికెట్ విషయం లో రెడ్లకు కేటాయించాలి అని తెలిపారు.లేకుంటే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిట్ల వాని పాలెం జడ్పిటిసి సభ్యురాలు గోవాతోటి సురేఖ, గోవాతోటి విజయ్, మద్దాల డేవిడ్ ఎక్స్ కో ఆప్షన్ నెంబర్, డేగల రవి రెడ్డి,దోమ నాగేశ్వర్ రెడ్డి, కొత్తపాలెం మాజీ సర్పంచ్ కుంచాల వీర రాఘవరెడ్డి, మారు బోయిన శ్రీనివా సరెడ్డి, వైసిపి నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తును స్తుతించుటయే మానవాళికి రక్షణ



కురిచేడు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరంలో క్రీస్తు స్తుతించుట వలన సర్వమానవాలకి క్రీస్తు కృపా కలుగును. ప్రభువైన యేసు ప్రభువును ప్రతిరోజు దినచర్యగా ప్రార్థించుకోవాలని తద్వారా పరిశుద్ధాత్మ గలిగినటువంటి ఏసు ప్రభు వలన పాపములు విడిచి పరలోకమున ఇహలో కమున సుఖశాంతులతో ఉంటారని శనివారం కురిచేడు ఎంపీడీవో కె.కుసుమకుమారి ప్రభువును వేడుకున్నారు. కురిచేడు మండలం కొత్త ఎన్ఎస్‌పి కాలనీలోని రోహి బైబిల్ భవనం నందు స్టేట్ బెస్ట్ స్పిరిచువల్ లీడర్ అవార్డు గ్రహీత రెవరెండ్ ఎం.కిరణ్ బాబు సారధ్యంలో శనివారం జరిగిన రోహి క్యాలెండర్ ఆవిష్కరణ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కె కుసుమకుమారి మాట్లాడుతూ క్యాలెండర్‌లో ఉన్న అను దిన వాక్య ఆశీర్వాదాలు దేవుడు ప్రజలందరికి అను గ్రహించాలని ప్రార్థించారు. అనంతరం ఎంపీడీవో కుసుమకుమారి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏంసి డైరెక్టర్ ముక్తిపుడి జెమీమా, గోపాలుని పార్వతి సుబ్బారావు, దైవజనులు డి.కోటేశ్వరరావు, కె.రమేష్, గూడూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీని బలోపేతం చేయాలి: వరికూటి నాగరాజు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేనపార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి మండలంలో పార్టీని బలోపేతం చేయాలని జనసేన కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి నాగరాజు జనసైనికులకు సూచించారు. మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో స్థానిక జనసేన కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఇంచార్జి భాద్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా మండలానికి వచ్చినందుకు మండల జనసేన అధ్యక్షుడు జానపాటిరాజా అధ్వర్యంలో నాగరాజును సన్మానించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం జనసేన నాయకులు సమన్వ యంతో పనిచేసి రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలు అవినీతిదోపిడీ లిక్కర్ మాఫియా ఇసుక కుంభ కోణం భూఆక్రమణలు ఆరాచకాలను ప్రజలకు వివరించి అభివృద్ధి సంక్షేమం అమలు రాష్ట్రభవిష్యత్ టిడిపిజనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలకు వివరించి రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థికి భారీమెజారిటీ సాధించి రాష్ట్రంలో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టే విధంగా కృషిచేయాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో వరికూటినాగరాజు, ఆర్.సునీల్ కుమార్, జానపాటి రాజా, మారాసులరాజా, రేనాటి వెంకటే శ్వర్లు, జి.అనిల్, యం.రమేష్, సంగిశెట్టి సాయి కళ్యాణ్, పార్లరాం బాబు, యం.రాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విపత్తుల సంసిద్ధత కోసమే ఈ జాగృతి కార్యక్రమం: డాక్టర్ శ్యామ్ సందీప్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సామాజిక బాధ్యత తోనే యువత ఉన్నత శిఖరాలకు చేరగలుగుతుంది.ప్రపంచ రెడ్ క్రాస్ పుట్టుక యుద్ధ వాతావరణం మధ్య క్షతగాత్రుల సేవ కొరకు రూపుదిద్దుకున్న, ప్రపంచ మంతా మానవతను పంచిందని రాష్ట్ర రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్స్ బ్లడ్ స్టోరేజ్ ల సమన్వయకర్త బి .వి.యస్.కుమార్ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగిన మహిళా ప్రొటెక్షన్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమం లో కుమార్ ముఖ్య అతిథిగా హాజరైనారు. సమావేశానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. శ్రీ నివాస్ రావు అధ్యక్షత వహించి కళాశాల యందు విద్యార్థులకు ఆరోగ్యమును అలాగే అనుకోని విపత్తుల సంసిద్ధత కోసమే ఈ జాగృతి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సందీప్ ఆరోగ్య జాగ్రత్తలు, రక్తహీనత , ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా స్పందించాలో వివరించారు. మహిళాపోలీస్ మరక జ్యోతి మహిళల సమస్యలపై , సైబర్ నేరాలపై అప్రమత్తంగా వుండాలని తెలిపారు. బాపట్ల జిల్లా ఛైర్మన్ నారాయణ భట్టు యువత ఆదర్శంగా సమాజాన్ని ప్రభావితం చేయాలని.కోరారు. డా.ప్రసన్న కుమారి, యన్ యస్ యస్ అధికారులు, కళాశాల ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

## పేకాట కోడిపందాలు నిర్వహిస్తున్న జూదరులు అరెస్ట్



రేపల్లె, మేజర్‌న్యూస్:కోడి పందేలు పేకాట నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్పై అబ్దుల్ రజాక్ హెచ్చరించారు. మండలంలోని రాజుకాల్వ గ్రామంలో కోడి పందాలు వేస్తూన్న ముగ్గురు వ్యక్తులని ఒక కోడిపుంజు రూ.960/- నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంగడిపాలెం పంచాయతీ లోని మృత్యుంజయ పాలెంలో పేకాట ఆడు తున్న ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకొని రూ.700/- జూదరులను అదుపులోనికి తీసుకున్నట్లు చెప్పారు. గ్రామాల్లో జూద క్రీడలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరు ణం లో సాంప్రదాయ ముసుగులో కోడిపందాలు నిర్వహించే వారు కటకటాలు లెక్కించక తప్పదని ఎస్పై అబ్దుల్ రజాక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను అడ్డుకుంటున్న కార్మికులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అధికారులు దొడ్డిదారిన పారిశుధ్య పనులు చేయించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకోవడానికి రాత్రి 10గంటల నుండి ఉదయం 6గంటల వరకు చలిని సైతం లెక్కచేయకుండా చీమకుర్తి మునిసిపల్ కార్మికులు మెయిన్ రోడ్డులోని షాపులు, షెల్టర్లలోనే సామూహికంగా నిద్రపోతున్నారు.



## జగన్ హామీల్లో 85శాతం ఫెయిల్

### రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి 99.5శాతం హామీలు అమలు చేశానని ప్రతి సభలో పదేపదే అబద్ధాలు డబ్బా కొడుతున్నారని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ధ్వజమెత్తారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా అదనంగా చేసింది నిజం అన్నారు. అందుకే నేడు అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు నాయుడుకి బ్రహ్మరథం పడుతున్నారు అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను జగన్మోహన్ రెడ్డి గొంతు కోశాడు. 2లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట తప్పడు అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రం కన్న 1000 రూపాయల అదనంగా పెంచుతామన్న హామీపై మడమతిప్పి అంగన్వాడీలను రోడ్డు పైకి నెట్టాడు. మద్య నిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీకి విరుద్ధంగా మద్యం ఆదాయం 15 ఏళ్లు బ్యాంకులకు తాకట్టు పెట్టాడు. విద్యుత్ చార్జీలు పెంచను అన్న హామీకి విరుద్ధంగా 64 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపాడు. సిపిఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మధ్య నిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు నివారణ లాంటి అనేక హామీలపై మాట తప్పి మడమ తిప్పడం అయినా 99.5శాతం హామీలు అమలు చేశానని అబద్ధాలు చెప్పుకుంటున్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి ఆసరాగా నిలబడి వారి జీవనోపాధికి తోడ్పాటున ఇచ్చింది మా ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదల నడ్డి విరుస్తూ అధిక భారాలు మోపుతూ వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నాడు. ప్రకాశం జిల్లాకు ముఖ్యమంత్రి 25 హామీలు ఇచ్చి 25కి 25 హామీలు అమలు చేయకుండా పూర్తిగా విఫలమయ్యాడు. యర్రగొండ పాలెం నియోజకవర్గానికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తానని చెప్పి, మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తానని చెప్పి పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్, యర్రగొండపాలెం మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, పుల్లలచెరువు మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జడ్పిలో ఉద్యోగులకు పదోన్నతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా పరిషత్‌లో ఆఫీస్ సబార్డినేట్‌ల నుండి రికార్డ్ అసిస్టెంట్‌ల ప్రమోషన్ పొందిన 13 మందికి, రికార్డ్



అసిస్టెంట్‌ల నుండి జూనియర్ అసిస్టెంట్‌ల ప్రమోషన్ పొందిన 5 మందికి ప్రమోషన్లను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బి.వెంకాయమ్మ అందిచారు. సదరు కార్యక్రమములో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి బి.జాలి రెడ్డి, అకౌంట్స్ అధికారి శ్రీనివాస రెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.విద్యా సాగర్ రెడ్డి, కార్యదర్శి పి.కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ అధ్యక్షులు పిట్టు శ్రీనివాస రావు, స్టేట్ కౌన్సిలర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వైసిపికి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేద్దాం: ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి మొదటినుంచి మోసగాడే అని తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని సూట్ కేస్ కంపెనీలు సృష్టించి వేల కోట్లు దోచుకోబట్టే 16 నెలలు జైల్లో ఉండాల్సి వచ్చిందని ఒక్క ఛాన్స్ అని చెప్పి రాష్ట్రాన్ని కూడా అదేవిధంగా దోచుకున్నాడని ఈసారైనా ప్రజలు మేలుకోకపోతే బిడ్డల భవిష్యత్తు నాశనం అవుతుందని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలోని 4వ వార్డు జనార్ధనస్వామి గుడి, నల్ల మల్లి వారి తోట ప్రాంతాల్లో శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనాసురుడు పెడుతున్న కష్టాలను ప్రజలు నాలుగున్నరేళ్లు ఓపికగా భరించారు. ఇప్పుడు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వటానికి సిద్ధమయ్యారు కాబట్టే, వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుంది. ఇన్చార్జిలను అటు ఇటు మార్చినా ఏమీ లాభం లేదు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఓటమి ఖాయం అయిపోయిందని కందుకూరులో కూడా మార్పు జరగబోతోందని నాగేశ్వరరావు చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నది ప్రజల ఆకాంక్ష అని తాము ఓడిపోతామని వైసిపి నేతలే చెబుతున్నారు. తెలుగుదేశం జనసేన



పార్టీల కూటమి ఘనవిజయం సాధించడం ఖాయమని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు మచ్చా మనోహర్ నాయకులు వలేటి వెంకటేశ్వర్లు, గుమ్మా శివ, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నాయకులు చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, చుండూరి శీను, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# సూర్య దినపత్రిక పేదల పక్షాన అక్షర సమరం సాగిస్తోంది

## సూర్య క్యాలండ్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ, మున్సిపల్ కమీషనర్





పొదిలి,మేజర్‌న్యూస్:నేటి దినపత్రిక సూర్య ఆరంభం నుండి పేద,బడుగు బలహీన వర్గాల పక్షాన అక్షర సమరం సాగిస్తుందని ఎస్ఐ వెంకట సైదులు,మున్సిపల్ కమీషనర్ డానియల్ జోసఫ్ అన్నారు.శనివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో సూర్య 2024 నూతన సంవత్సర కార్యలెండర్ ఆవిష్కరణలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.భవిష్యత్తులో సూర్య దినపత్రిక ప్రజల పక్షాన నిలబడి ప్రజల హృదయాల్లో నిలవాలని ఆకాంక్షించారు.తొలుత సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిధులుగా వచ్చిన ఎస్ఐ వెంకటసైదులు,మున్సిపల్ కమీషనర్ డానియల్ జోసఫ్‌కు సూర్య దినపత్రిక ఆర్‌సి ఇన్‌చార్జి ముల్లా హసన్‌వలి(బడే) శాఉవాలు కప్పి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో శానిటరీ ఇనిస్పెక్టర్ మారుతీరావు,వైకాపా పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,జిల్లా కర్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,రెడ్డి జేఏసి డాక్టర్ విభాగం సహాయ కార్యదర్శి డాక్టర్ యర్రంరెడ్డి వెంకటరెడ్డి,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్,మూదాలవారిపాఎం సొసైటి అధ్యక్షులు అనికాళ్ళ ఈశ్వరరెడ్డి,పేరం పాపిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి,కొనకనమిట్ల మండల మాజీ వైకాపా కన్విన్ రాచమర్ల వెంకటరామిరెడ్డి,మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్,ముల్లా జిందాబాష,నగర పంచాయతీ బీసి సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్‌యాదవ్, ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు,అధికార ప్రతినిధి కోగర వెంకట్రావ్,మైనార్టీ నాయకులు ముల్లా హసన్‌వలి,ముల్లా జాకీర్,షేక్ పచ్ఛాహుస్సేన్,అన్నవరం శ్రీనివాసరెడ్డి,యూత్ నాయకులు యర్మారెడ్డి రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కుందుర్తిలో ఘనంగా అయ్యప్ప స్వామి నగరోత్సవం

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని కుందుర్తి గ్రామంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి నగర ఉత్సవం అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించుకున్నారు ముందుగా అయ్యప్ప స్వామి విగ్రహానికి





అర్చక స్వామి రావిపాటి శేషగిరి శర్మ గురు స్వామి తేలప్రోలు శ్రీనివాసరావు ఎన్నారై తేలప్రోలు సుబ్బారావు ఆధ్వర్యంలో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం గ్రామంలోని ప్రధాన వీధులలో విద్యుత్ దీపాలతో అలంకరించిన అశ్వ వాహనంపై స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు 108 కళాశాలతో గ్రామంలో నగర ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భవాని స్వాములు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోర్టును జిల్లా జడ్జి సోమశేఖర్ తనిఖీ



చీరాల, మేజర్ న్యూస్: కోర్టు తనిఖీలలో భాగంగా సెకండ్ అదనపు ప్రకాశం జిల్లా జడ్జి ఎంఎ సోమశేఖర్ చీరాల విచ్చేశారు. స్థానిక కోర్టులో శనివారం తనిఖీలలో భాగంగా విచ్చేసిన జడ్జి సోమశేఖర్‌ను న్యాయవాదుల సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి సోమశేఖర్‌కు న్యాయవాదుల సేవా సంఘం ప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందజేసి, పూలమాలలు వేసి, దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో ఉన్న న్యాయదేవతకు పూలమాల వేసి, మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి షేక్ రెహానా, అడిషనల్ సివిల్ జడ్జి నిషాద్‌నాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి రమేష్‌బాబు, కమిటీ సభ్యులు, బీజేసాయిబాబు, రవికుమార్‌రెడ్డి, సిహెచ్ మస్తాన్‌రావు, శ్రీకాంత్, అర్ వెంకటేశ్వర రెడ్డి, కొప్పోలు వాసుబాబు, తారక, శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధికారమే లక్ష్యంగా పనిచేయాలి: బిఎన్ విజయకుమార్





మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండల టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు అధ్యక్షతన మండలంలో ఉన్న ప్రతి బూతులలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలతో, ముఖ్య నాయకులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంత నూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి బూత్‌లలో బాబు స్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి టీడీపీ మేనిఫెస్టోలో వున్న పథకాల గురించి ప్రతి కుటుంబానికి వివరించాలని నాయకులకు సూచించారు. వచ్చే ఎన్నికలలో అందరూ కష్టపడి పనిచేసి టీడీపీని అధికారంలోకి తీసుకొని రావాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్ రావు, క్లస్టర్ ఇంచార్జిలు దేవబత్తిన ప్రసాద్, పాటిబండ్ల అజయ్ బాబు, ఎంపీటీసీ అద్దేపల్లి భవానీ, మండవ గోపీచంద్, చింతల శ్రీను, ముళ్ళూరి మురళి, దొప్పా శేషయ్య, సీతారాంపురం గ్రామ సర్పంచ్ మండవ శివానందరావు, అబ్బూరి శేషగిరిరావు, మారెళ్ళ హరికుమార్, నైనాల భావన్నారాయణ, రావి నరసింహారావు, రావి ఉమామహేశ్వర రావు, కడియాల రఘుబాబు, అన్నమనేని సుబ్బారావు, బోడపాటి రామకృష్ణ, ఐటీడీపీ ప్రభుదాస్, అనిల్, నాగరాజు, దాసరి రమేష్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, బూత్ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ, ప్రజా వేదికలో ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని వై.కొత్తపల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు, ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి గుడికి చేరుకున్న అయోధ్య అక్షతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంకు అయోధ్య రామజన్మభూమి నుంచి తెచ్చిన అక్షతలను గిద్దలూరు దేవాలయ కమిటీ, విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో అక్షతలను శ్రీ పట్టాభిరామ స్వామి దేవస్థానం నుంచి భాజా భజంత్రీలతో శ్రీరామ స్వామి నామ స్మరణలతో వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి గుడికి కమిటీ సభ్యులు, భక్తులు తీసుకొచ్చారు. అక్షతలను స్వామివారి గర్భగుడిలో పెట్టి పూజారి వేదమంత్రాలతో పూజలు చేశారు. తదానంతరం నిర్వహించిన సమావేశానికి ఆలయ అధ్యక్షులు ఓ.వెంకటయ్య అధ్యక్షత వహించి అయోధ్య అక్షతల ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ప్రధాన కార్యదర్శి చల్లా రమేష్ మాట్లాడుతూ బాల రాముని నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చల్లా రమేష్‌యాదవ్, గిద్దలూరు నియోజకవర్గ ఆలయాల కన్వీనర్ యర్రారెడ్డి, విశ్వహిందూ పరిషత్ సభ్యులు రాజు, గుప్త, ఆలయ పాలక మండలి సభ్యులు ముత్యాల యల్లయ్య, ఐటంరాజు కుమ్మరి పాండు, పిచ్చయ్య, బొంత శ్రీనివాసులు, బొంత పాండు, కడిదం శ్రీనివాసులు, ఓబులేసు, రామయ్య, మోహన్ కృష్ణ తదితరులు, భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని అక్షతల ప్రాధాన్యతలను తెలుసుకున్నారు.

# పేస్ కళాశాలలో విద్యార్థులతో పూర్వ విద్యార్థులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల నందు 2012, 2013 సంవత్సరంలో ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని వివిధ బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగాలు చేస్తున్న కొంతమంది పూర్వ విద్యార్థులు కృష్ణ తేజ కోనపురెడ్డి కంప్యూటర్ సైంటిస్ట్ ఇన్ అడోబ్ కంపెనీ, ప్రభుదాస్ కుప్పల యాప్ లీడ్ యాకో కంపెనీ, పుష్ప పసుపులేటి సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఇన్ రూబ్రిక్ కంపెనీ, ప్రస్తుతం చదువుతున్న తృతీయ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా వాళ్ళ అనుభవాలు ప్రస్తుత సాంకేతిక రంగంలో ఉన్నటువంటి అవకాశాలు దానికి కావలసిన నైపుణ్యాలు ప్రణాళికలు ఎలా పెంపొందించుకోవాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఈ కళాశాలలో నైపుణ్య శిక్షణ, ప్లేస్మెంట్స్ వలన శనివారం ఈ స్థాయిలో ఉన్నామని మీరు కూడా కళాశాల ఇస్తున్న ఇలాంటి చక్కని ట్రైనింగ్స్, ప్లేస్మెంట్స్‌లో పాల్గొని ఉన్నత శిఖరాలని అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ఆర్థిక మాంద్యం దాని ప్రభావం ఐటి రంగంపై ఎలా ఉందో క్లుప్తంగా వివరించి ఇలాంటి ప్రభావాన్ని ఎలా అధిగమించాలో ఉద్యోగాల్ని ఎలా సంపాదించుకోవాలో తదితర విషయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తృతీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు వాళ్లకి కలిగిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ మద్దిశెట్టి శ్రీధర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ, పేస్ కళాశాలలో విద్యను అభ్యసించి వివిధ రంగంలో ఉన్నత హొదాలో స్థిరపడిన పూర్వ విద్యార్థులను అభినందించారు.

అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివి కే. మూర్తి మాట్లాడుతూ ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనం వలన ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమ అవసరతలను గుర్తించి తదనుగుణంగా తమ వృత్తి విద్య నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఎంతో గాను దోహదపడుతున్నాయని తెలిపారు. ఈవెంట్ కన్వీనర్ డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె.రూప అక్కేష్ మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్స్ మరెన్నో భవిష్యత్తులో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# గ్రామీణ క్రీడాకారులను ఆదరించడం కోసం ఆడుదాం ఆంధ్ర



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను గుర్తించి వారిలో ప్రతిభను వెనక్కి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మోటుమాల గ్రామ సర్పంచ్ కోడూరి గోపి అన్నారు. శనివారం మోటుమాల, గుండమాల గ్రామ పరిధిలో ఆడదాం ఆంధ్ర క్రీడలను సర్పంచ్ కోడూరి గోపి, గుండమాల సర్పంచ్ కారని జయరావు లు ప్రారంభించారు. రెండు గ్రామాల పరిధిలో క్రికెట్ ఆడించడం జరిగింది. విజేతలను మండల స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ కోడూరి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర రెడ్డి, లావణ్య, సచివాలయం సిబ్బంది, కొత్తపట్నం ఫిజికల్ డైరెక్టర్ సాయికిషోర్, పిఇటిలు పాల్గొన్నారు. ఈ నెల 21న రూ.22వేలు ఇవ్వడం జరిగింది. 30న సాయంత్రం ఐదు గంటలకు రూ.13వేలు ఇవ్వడం జరిగింది. మొత్తం ఇప్పటికీ 35 వేల రూపాయలు ఇచ్చారన్నారు.

# జగన్ పాలనలో అల్లాడిపోతున్నాం

**– 12వ డివిజన్‌లో పర్యటించిన జనచైతన్య బృందం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అనిల్ కుమార్ కటకంశెట్టి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా 75వ రోజు జనచైతన్య యాత్రలో భాగంగా ఒంగోలులోని 12వ డివిజన్‌లో మరాఠీ పాలెంలో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజానీకం జనసేన నాయకులతో మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో పెరిగిన ధరలతో మేము జీవనం సాగించడం చాలా కష్టంగా మారిందన్నారు. ప్రజల ఆదాయం పెరగలేదు కానీ కుటుంబ పోషణ ఖర్చు మాత్రం పెరిగిందన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఏర్పాటు కాబోయే



ప్రభుత్వంలో మన ప్రాంత అభివృద్ధికి కచ్చితంగా పాటుపడతామన్నారు. కీలకమైన సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే తీర్చేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అలానే 75 రోజులు సందర్భంగా స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల,ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి,సుధాకర్ చంగళశెట్టి,ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, జనసేన నాయకులు సుధాకర్ పసుపులేటి, మహేష్ జగితపి, గల గల పవన్, రాఘవ చంగళశెట్టి, చెన్ను నరేష్, నరసింహారావు, కొట్ర సాయి, రవీంద్ర, కోర శశి కుమార్, జనసేవ శ్రీనివాస్, యాదల సుధీర్, బన్నీ, అవినాష్ పర్చూరి, పాండి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు పలు ఆంక్షలు:ఎస్ఐ

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండల ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్సై నాగమల్లేశ్వర రావు తెలిపారు. నూతన సంవత్సరానికి సుఖ సంతోషాలతో స్వాగతం పలకండి రెస్టారెంట్లు, బార్లు పోలీసులు విధించిన ఆంక్షలను అనుసరించి నడుపవలేను. అక్రమంగా అధిక ధరలను స్వీకరిస్తూ మందుబాబులకు సిట్టింగ్ ఇచ్చే హొటల్స్‌పై చర్యలు తప్పవు. పటాకులు పేల్చేవారు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలి, యువకులు ద్విచక్ర వాహనాలకు సైలెసర్లు తీసేసి



ప్రజలకు ఇబ్బందికంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

స్థానిక ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు మండల ప్రజలకు పలు సలహాలు, హెచ్చరికలు చేశారు. రాబోయే నూతన సంవత్సర వేడుకల పట్ల పలు జాగ్రత్తలు తెల్పారు. ముందుగా మండల ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీల రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయండి - ప్రసాదరావు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: బీ.సీ.ల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాట రథయాత్ర నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బీసీ కార్యదర్శి మాజీ సర్పంచ్ గురజాల ప్రసాదరావు శనివారం నాడిక్కడ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను చైతన్య పరచడానికి ఈనెల7వ తేదీ ఇఛ్చాపురం నుండి ప్రారంభమైన యాత్ర 31వ తేదీ ఉలవపాడుకి వస్తుందని, బీసీలందరూ ఈ కార్య క్రమంలో పాల్గొని ఈయాత్రను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. కుల గణన చేపట్టి రాబోయే ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించి, అన్ని పార్టీలు బీసీలకు 90 అసెంబ్లీ స్థానాలతో పాటు 13 లోక్ సభ సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల బిల్లులో బిసి మహిళలకు సబ్ కోట కల్పించాలన్నారు. అనంతరం బీసీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, కిషోర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల ధర్నా, నిరసన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కనీస వేతనం 26వేలు అమలు చేయాలని కోరుతూ గత 18రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది శనివారం సి.ఎస్.పురం సచివాలయం వద్ద ధర్నా చేసి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పట్టించు కోకుండా ఈఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటతప్పారని తక్షణమే డిమాండ్లను పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాల వద్ద ధర్నా



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల ప్రాజెక్టు వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో 19వ రోజు వెలిగండ్ల , సిఎస్పురం హెచ్ఎంపాడు మండలాల పరిధిలోగ్రామ సచివాలయాల వద్ద పిల్లల తల్లిదండ్రులతో ధర్నా చేపట్టి, అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం సచి వాలయ కేంద్రాలలో అధికారులకి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, కార్యదర్శి ఎక్కంటి రాధమ్మ, ముక్కు మహాలక్ష్మమ్మ సెక్టార్ లీడర్లు గొర్రె ముచ్చు సలోమి, రెడ్డెం తిరుపతమ్మ, సిహెచ్ రఫీయా, అన్నెబోయిన పెద్దక్క, ఆదిలక్షమ్మ, దమ్ము పద్మావతి, సోము వెంకట శ్రీలక్ష్మి, నాగేంద్రమ్మ, నారాయణమ్మ, బీజ్జం విజయలక్ష్మి, పాపబత్తిన ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గుర్రై చికిత్స పొందుతూ మృతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో గాయపడి గుంటూరు లోని ప్రభుత్వ వైద్యశాల లో చికిత్స తీసుకుంటున్న టిడిపి కార్యకర్త దివి మోహన్ కృష్ణ(28)మృతి చెందారు.భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన దివి మోహన్ కృష్ణ మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదానికి గురై గుంటూరు లోని ప్రభుత్వ వైద్యశాల నందు గత నాలుగు రోజులుగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మోహన్ కృష్ణ మృతి తో ఐలవరం గ్రామంలో విషాదఛాయలు అలుము కొన్నాయి.మృతుడు తెనాలి పట్టణంలో బంగారు ఆభరణాలు తయారు చేసే పని చేసుకుంటూ, కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్న తరుణంలో, ప్రమాదానికి గురై మరణించడం ఆ కుటుంబానికి తీరనిలోటని గ్రామస్తులు వాపోయారు.

# ప్రధానమంత్రి - జన్‌మన్‌పై గిరిజనులకు అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పిఎం- జన్ మన్ మంత్రి జన జాతి న్యాయ మహా అభియాన్ కార్యక్రమంలో భాగం గా శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ - న్యూఢిల్లీ నుంచి అధికారి కుంజ్ బిహారీ గారు దోర్నాల మండలం మర్రిపాలెం చెంచు గూడెంలో ఉన్న గిరిజన ప్రజలతో ముఖాముఖి నిర్వహించి పిఎం జన్ మన్ సర్వే జరిగే విధానం గురించి వాళ్లకు ఉన్నటువంటి అవసరాల గురించి కేంద్ర ప్రభుత్వం నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరిస్తూ విద్య, వైద్యం, పక్కా గృహాలు మొదలగు అవసరాలు అన్ని కూడా ఈ పథకం ద్వారా పొందవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ సర్వే వచ్చేనెల జనవరి 5వ తేదీ వరకు వరకు జరుగుతుందని అప్పటిలోగా వారి అవసరాలు సర్వేలో పొందుపరచుకొని ఈ పథకాన్ని అంద రూ ఉపయోగించుకునే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. అనం తరం దోర్నాలలో గల ఏకలవ్య స్కూల్‌ను సందర్శించి విద్యార్థులచే అక్కడి పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి శాఖ ఆంధ్రప్రదేశ్ నుంచి హరికృష్ణ, పి.య.యు ఫీల్డ్ ఆఫీసర్ మధుసూదన్ డి.యల్.డి.ఓ సాయి కుమార్, ఐటీడీఏ శ్రీశైలం నుండి అద నపు పిఓ ధనుంజయ రావు, ఐటీడీఏ యస్.ఓ నాగేశ్వరరావు, ఏ.పి.ఓ వినయ్ కుమార్, టిఏ లాలా అహ్మద్ ఉన్నారు. వారితో పాటుగా సంబంధిత శాఖల అధికారులు వారి వెంట ఉన్నారు.

## విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: విద్యారుల్లో చదువులు పట్ల పోటీతత్వం పెరిగి కష్టపడి చదివితే ఉన్నత స్థితికి చేరుకోవచ్చు అని మార్టూరు ఎం.ఈ.ఓ వస్త్రం నాయక్ అన్నారు. శనివారం కొలలపూడి హైస్కూల్ నందు 10వ తరగతి విద్యారులకు మోరపాకుల వెంకటస్వామి, రమేష్ చక్రవర్తి జ్ఞాపకర్థం స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమనికి హెడ్ మాస్టర్ బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ప్రభుత్వం, దాతలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న రాయితీలు వినియోగించుకోవాలి అని కోరారు. విద్యారులు అనుకున్న లక్ష్యం సాధించేవారకు కష్టపడి చదవాలని సూచించారు. ఈ పాఠశాలలో చదివి 30 మంది ఉపాధ్యాయులుగా, 20 మంది సచివాలయంలో ఉద్యోగులగా, ముగ్గురు ఎస్ఐలుగా, సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తున్నారని, పాఠశాల అభివృద్ధికి తనవంతు ఎల్లప్పుడూ కృషి చేస్తానని సర్పంచ్.ఎం.సతీష్ కుమార్ అన్నారు. గ్రామ పెద్ద కండిమల్ల రామకోటేశ్వరవు విద్యార్థుల విజయానికి పలు సూచనలు చేశారు.విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ అందిస్తున్న సర్పంచ్ ఎం.సతీష్ కుమార్‌ను ఉపాధ్యాయులు ముకుందరావు, శ్రీనివాసరావు, రవి, రామకోటేశ్వరవు, తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్, సుజాత, ప్రతిభదేవి, ఝాన్సీలక్ష్మి, సాయి సుమంత్ పాల్గొని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఆటో మొబైల్ షాప్ దగ్ధం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: విద్యుత్ షార్ట్ సూర్క్యూట్ కారణంగా ఆటో మొబైల్ షాప్ పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన బేస్తవారిపేట జంక్షన్‌లోని ఒంగోలు నుండి గిద్దలూరు వెళ్లే రోడ్డులో పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగింది. తెలిసిన వివరాల మేరకు చెట్టిచర్ల గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి గత 14 సంవత్సరాల కిందట మొబైల్ షాప్ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఆటోమొబైల్ షాప్ మొత్తం తగలబడిపోయింది. అయితే అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో షాపులోనీ మొత్తం వస్తువులన్నీ దగ్ధమైపోయా యి. ఈ ప్రమాదంలో షాపు యజమానికి సుమారు 10 నుంచి 15 లక్షలు ఆస్తి నష్టం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు మంటలలో పూర్తిగా షాప్ దగ్ధమైపోయింది. షాపులోని మొత్తం వస్తువులు పూర్తిగా దగ్ధమైపోవడంతో బాధితుడు శివ బోరున విలపిస్తున్నాడు. జరిగిన నష్టానికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆయన కోరుతున్నాడు.

## గిద్దలూరులో టీడీపీ, జనసేన పార్టీల మధ్య విభేదాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షుడు అసహనము వ్యక్తపరిషను గిద్దలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వర్గ విభేదాలు కలవు గిద్దలూరు నియోజకవర్గంలో అధికారికంగా టికెట్ ఏపార్టీకి. ఏపార్టీ బరిలో దిగబోతుందని అధికారికంగా ఇంతవరకు ప్రకటించలేదు. ఈ మధ్య కాలంలో జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ పొత్తు విషయంలో నియోజకవర్గ టికెట్ విషయంలో నీకా, నాకా అని రెండు పార్టీల మధ్య పోటా పోటీ ఏర్పడడంతో ఇన్చార్జీలు మధ్య విభేదాలు ఏర్పడినట్లు తెలుస్తుంది. గ్రామాలలో జనసేన కార్యకర్తలు అయోమయ స్థితిలో ఉన్నారని అధ్యక్షులు తెలియజేశాడు.

## విజయవంతమైన వికసిత్ భారత్ సంకల్పయాత్ర



కొమరోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర శనివారం దద్దవాడలో జరిగిన కార్యక్రమంతో మండలం మొత్తం మీద 14 పంచాయతీలు విజయవంతంగా స్థానిక ఎంపీడీవో డి.నరసయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 24వ తేదీ అల్లినగరం గ్రామపంచాయతీతో ప్రారంభమైన వికసిప్ భారత్ సంకల్పయాత్ర నేటితో ముగిసిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, జన్‌ధన్ యోజన, పోషణ యోజన, ఆయుష్మాన్ భారత్, తదితర పథకాల గురించి, వాటి ద్వారా పొందుతున్న లబ్ధిని గురించి, ఆయా శాఖల మండల అధికారులతో సవివరంగా తెలియపరుస్తూ సంబంధిత శాఖ ద్వారా పొందిన లబ్ధిని లబ్ధిదారుల ద్వారా అభిప్రాయాలు తెలియజేస్తూ, వాటిని వినియోగించుకోవాల్సిన విధానాన్ని దరఖాస్తు చేసుకోవాల్సిన విధానాన్ని తెలియ చెప్పడం జరిగింది. అలాగే కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ సందేశాన్ని వినిపించడం ప్రతిజ్ఞ చేయించటం వ్యవసాయ పరికరమైన డ్రోన్ విధానాన్ని ప్రయోగాత్మకంగా తెలియజేయడం జరిగింది. మండలంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో ఆయా పాఠశాల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మండలం అంతటా 14 పంచాయతీలలో కార్యక్రమ నిర్వహణలో సహకరించి వారి వారి శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసి వివరించిన మండల శాఖ అధికారులకు వారి సిబ్బందికి, అలాగే ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేసిన స్థానిక ఎలిసా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీకి, ప్రధానంగా స్థానిక ప్రజా ప్రతినిధులు జడ్పిటిసి వెంకట నాయుడు, ఎంపీపీ అమూల్య, బిజెపి ప్రతినిధులు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు, వాలంటీర్లు, సిబ్బందికి వికసిత్ భారత్ సంకల్పయాత్రను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## అక్రమ మద్యం బాటిళ్లు పట్టివేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో శనివారం అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని ఎస్ఐ మహేష్ అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుండి 70(180ఎం.ఎల్) మద్యం బాటిల్లను ఎస్సై మహేష్ స్వాధీనం చేసుకున్నారు. గిద్దలూరు నుంచి అంబవరం గ్రామానికి ఈ మద్యం బాటిలను తరలిస్తుండగా పట్టుకున్నామని ఎస్ఐ మహేష్ వెల్లడించారు. అక్రమంగా మద్యం తరలించిన అమ్మిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ప్రజలను ఎస్ఐ మహేష్ హెచ్చరించారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను స్థానిక సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ.బాజిరెడ్డి శనివారం అరెస్టు చేశారు. మండలంలోని రామాయపట్నం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చెనికాల వెంకటేశ్వర్లు వద్ద 34 మద్యం సీసాలను స్వాధీనం చేసుకు న్నారు. అలాగే కరేడు పంచాయతీలోని వాకా గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న పొడమేకల చెంచయ్య వ్యక్తి వద్ద 15 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

### - రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి ఆది మూలపు సురేష్ అన్నారు. కార్మి కులు ప్రధానంగా జీత భత్యాలు, ఉద్యోగ భద్రతపై డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. పారిశు ద్ధ్య కార్మికులకు ఏ రాష్ట్రంలో లేని జీతాలు ఏపీలోనే ఇస్తున్నామన్నారు. మినిమం టైం స్కేలు అమలు అంశం సీఎం దృష్టికి తీసుకెళ్తామని ఆదిమూలపు సురేష్ తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరుకావాలని ఆయన కోరారు.

## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటెన్షిప్ ప్రోగ్రాం

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రోజున కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటెన్షిప్ పై వర్కుషాప్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ ఇంటెన్షిప్ ప్రోగ్రాం వర్క్ షాప్ కార్యక్రమానికి కళాశాల నుంచి రిసోర్స్ పర్సన్స్‌గా పి.మనోహర్, ఏ.అమృతవల్లి వ్యవహరించి



విద్యార్థినీ విద్యార్థులకు ఇంటెన్షిప్ ప్రాముఖ్యతను, ఒక ఆర్గనైజేషన్లో ఆర్గనైజ్ ప్లానింగ్ ఎలా ఉంటాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్లెర్నింగ్ ప్రాముఖ్యత, ఈ కంప్యూటర్ యుగంలో మనం ఎలాగ వర్క్ చేయాలి అనే వాటిపై వివరించామని తెలిపారు. ఈ వర్క్ షాపుకు ఏపీ మోడల్ స్కూల్ మిట్టమీద పల్లి 9,10, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు డాక్టర్ జెవి అనిల్ కుమార్, పి.రామ్మోహన్, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పివి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ఏపీ మోడల్ స్కూల్ మెట్టిమీదపల్లి వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, నేషనల్ ట్రైనర్ బాషా, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర, విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు బ్యారన్ దగ్ధం

### - రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: చంద్రగిరి గ్రామంలో గంగిరెడ్డి పెద్ద కొండగురువారెడ్డి బ్యారన్ అద్దెకి తీసుకొని సాగు చేస్తున్న మండలంలోని విఠలాపురం గ్రామ నివాసి నవులూరి సురేంద్ర మోహన్ రావు సాగు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఒక బైటర్ విరిగి పొయ్యి మీద పడి బ్యారన్ దగ్ధమైంది. అందులో పొగాకు ఒక 7క్వింటాళ్ళు రూ.2లక్షలు, బ్యారన్‌లో సామాను ఒక 3 లక్షల రూపాయలు నష్టం మొత్తం 5లక్షల వరకు నష్టం వాటిల్లింది అని రైతు నవులూరి సురేంద్ర మోహన్ రావు తెలిపారు.



## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నూతన సంవత్సరపు డైరీ -2024 ఆవిష్కరణ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నూతన సంవత్సరపు డైరీ -2024ను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణచైతన్య మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త ఉత్తేజాన్ని ఏర్పరచుకోవాలని మీ అనుకున్న పనులన్నీ సకాలంలో జరగాలని కోరారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు డాక్టర్ జెవి అనిల్ కుమార్, పి.రామ్మోహన్, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పివి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

కందుకూరు, మేజర్‌న్యూస్: జనవరి 2వ తేదీన నెల్లూరు జిల్లా ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులుకోరారు. స్థానిక కోటారెడ్డిభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం నెల్లూరు జిల్లా కన్వీనర్ ఎస్ కే శాన్వాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అది మర్చిపోయిందని రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని రాయితీలో ఎరువులు ఇస్తామని అదేవిధంగా రుణమాఫీలు చేస్తామని అనేక హామీలు ఇచ్చి రైతులను నిలువున నట్టేట్లో ముంచిందని ఆయన అన్నారు. ఇప్పటికే అనేక మంది రైతులు తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడి కూడా రాలేక చనిపోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతులను ఆదుకొని రైతు పంటకి గిట్టుబాటు ధర కల్పించి ,బ్యాంకు రుణాలు



ఇప్పించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, రైతు సంఘం నాయకులు ఎం లక్ష్మీనారాయణ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దర్గా బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దళితరైతులను దగాచేసిన జగన్ ప్రభుత్వం



కందుకూరు,మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత దళితరైతుల దగ్గర ఉన్న అసైన్మెంట్ భూములను జగనన్న కాలనీలు పేరుతో బలవంతంగా లాక్కొని దళితరైతులను దగాచేశారని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళితరైతు కూలీలకు , పేదలకు అసైన్మెంట్ భూములను పంచిపెట్టి భూమికి యజమానిగా చేశారని మోషే గుర్తుచేశారు. జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితరైతుల దగ్గర ఉన్న అసైన్మెంట్ భూములను బలవంతంగా , బెదిరించి లాక్కొని దళితరైతులను రోడ్డును పడేశారని మోషే ఆవేదన వ్యక్తంచేశారు.దళితరైతులపై జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టించి పోలీసులు చేత అవమానకరంగా కొట్టించడమే కాకుండా 4సంవత్సరాల నుండి కౌలు డబ్బులు చెల్లించకుండా దళితులను నట్టేట ముంచిందన్నారు. త్వరలో జరగనున్నఅసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

## చెమ్మనూరు గోల్డ్‌లోన్ శాఖను ప్రారంభించిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన చెమ్మనూరు క్రెడిట్స్ అండ్ ఇన్వెస్ట్మెంట్స్ శాఖను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రజల మన్నన పొంది వ్యాపారాభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రామచంద్ర,సిఐ నఫీజ్‌బాషా, నెల్లూరుజిల్లా వైకాపా యువజన విభాగ సెక్రటరీ షేక్ మహబూబ్‌బాషా, రావులకొల్లు బ్రహ్మానందం, దాసరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మద్యాన్ని పట్టుకున్న సెబ్ అధికారులు

పొదిలి,మేజన్యూస్: జిల్లా జాయింట్ డైరెక్టర్ కె నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ సుదీర్‌బాబు పర్యవేక్షణలో శనివారం సెబ్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఆరు ఫుల్ బాటిళ్ళను స్వాదీనం చేసుకొని,ఇద్దరిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా సెబ్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో అక్రమ మద్యం బాటిళ్ళు తరలించినా,నిల్వ ఉంచినా చట్టరీత్యా నేరమన్నారు.ఎవరైనా అక్రమ మద్యం నిల్వ ఉంచితే తమ శాఖకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ఎండి హసీం, కానిస్టేబుల్ చలపతి, వెంకట్రావ్, కోటేశ్వరరావు,గురవయ్య,పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### - కుల నిర్మూలన పోరాట సమితి డిమాండ్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికులకు జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే నిరవధిక సమ్మె 8 రోజులకు చేరుకుంది. ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తూ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న పోరాటాన్ని అవహేళన చేసే విధంగా జగన్ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని కె.యన్.పి.యస్ అభిప్రాయపడుతుంది. గత ఎనిమిది రోజులుగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా చీమకుర్తి మున్సిపల్



కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న పోరాటానికి కుల నిర్మూలన పోరాట సమితి మద్దతు తెలియజేసి వారి పోరాటంలో భాగస్వామ్యం అయింది. ఈ సందర్భంగా కుల నిర్మూలనా పోరాట సమితి మండల అధ్యక్షులు ఆరెతోటి రాంబాబు మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ,కార్మికులకు అంగన్వాడీలకు, ఉద్యోగులకు, అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత జగన్ వారికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రభుత్వంవందలకోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని దోపిడీ చేస్తూ గ్రామాలను, పట్టణాలను శుభ్రం చేసే కార్మికులకు కనీస వేతనం ఇవ్వడానికి కూడా ఇష్టపడకుండా కార్మికులు, అంగన్వాడీలు చేసే పోరాటాన్ని అణిచి వేసే పద్ధతులు అవలంభించడం సరైన చర్య కాదని వెంటనే మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వాళ్ళ హక్కులను కాపాడాలని ఈ సందర్భంగా వారు కోరారు. శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలియజేసిన వారిలో కె.ఎన్.పి.ఎస్ మండల నాయకులు గంటనపల్లి పోతురాజు, పాత్తూరు శ్రీనివాసరావు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలపై అబద్ధాలు మానుకోవాలి

కంభం, మేజర్‌న్యూస్: స్థానిక కందులాపూర్ సెంటర్లో ఏర్పాటు చేసిన అంగన్వాడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో 18వ రోజు కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి ఆయాలు 320 మంది దీక్షలో కూర్చున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం



అంగన్వాడి అక్క చెల్లెమ్మలపై చెప్పే అవస్తవాలు మానుకోవాలి, వేతనాల పెంపు, గ్రాడ్యుటీ అమలు చేయాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు చాలా చేశామంటూ కొన్ని అవాస్తవాలతో గ్రూప్ ఆఫ్ మినిస్టర్లు ప్రకటన రిలీజ్ చేశారు. దీనిని మేము ఖండిస్తున్నాము. అంగన్వాడి సమస్యలను త్వరగా పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ షేక్ అన్వర్ బాషా, కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల అంగన్వాడి కార్యకర్తలు శ్రీదేవి, ఆదిలక్ష్మి, సరళ దేవి, రమణమ్మ, రాజేశ్వరి, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## కాలేజి గ్రౌండ్‌లో విద్యుత్ బల్బ్‌లు ఏర్పాటు చేయించిన వాకా



పొదిలి,మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాథపురంలోని కాలేజి గ్రౌండ్‌లో గత కొన్ని రోజులుగా విద్యుత్ బల్బ్‌లు వెలగక వాకర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి శనివారం తన సొంత నిధులతో కాలేజి గ్రౌండ్‌లో నూతన విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి బల్బ్‌లను ఏర్పాటు చేయించారు.దీంతో తమ కష్టాలు తీరి పోయాయని వాకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.తన సొంత నిధులతో విద్యుత్ స్థంబాలు,బల్బ్‌లు ఏర్పాటు చేయించిన మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డికి వాకర్స్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో మీగడ ఈశ్వరరెడ్డి,గుంటూరి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హోమ్ గార్డ్ మృతి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెూమ్ గార్డ్ తిరుపతిరెడ్డి గుండె పోటుతో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు స్థానిక ఓ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షల విధుల్లో ఉండగా గుండెపోటుకు గురైన హెూమ్ గార్డ్ తిరుపతిరెడ్డిని ఒంగోలు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించలేని జగన్ ప్రభుత్వం

దర్శి, మేజర్‌న్యూస్: సచివాలయంలో పనిచేసే చిరుద్యోగులతో పోటీగా అంగన్వాడీ సెంటర్లను తూతూమంత్రంగా నడుపుతోందని రైతుసంఘం దరిశి డివిజన్ కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు విమర్శించారు. సచివాలయం చిరుద్యోగులతో సెంటర్లను నడపటానికి నిరసనగా దర్శి సిడిపిఓ ఆఫీసు వద్ద నుండి అంగన్వాడీలు, ఆయాలు ప్రదర్శనగా దర్శి



నగరపంచాయితీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీలు 19 రోజులుగా కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యుటీ చెల్లింపు వంటి న్యాయమైన డిమాండ్లపై సమ్మె చేస్తుంటే ఇతర డిపార్ట్మెంట్‌లలో చిరుద్యోగులుగా పనిచేస్తున్న సచివాలయం, విఓఏ, వాలంటీర్లు మున్సిపల్ సిబ్బందితో సెంటర్ల తాళాలు పగులగొట్టి సెంటర్లు నడిపిస్తున్నారని, ప్రభుత్వం తాళాలు పగుల కొట్టలేదని మంత్రి బొత్స ప్రకటించారని, అంగన్ వాడీలు తాళాలు పగుల కొట్టిన వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇంత చేస్తున్న ఎక్కడా బాలింతలు, గర్భిణీలు, పిల్లలకు ఆహారం అందించడం లేదని, తాళాలు తీసి ఫోటోలు అధికారులకు పంపడం మాత్రమే జరుగుతుందని సెంటర్లు మూతబడతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు పరచాలని కోరారు. సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలను అంగన్ వాడీలు తిప్పికొట్టాలని కోరారు. అనంతరం కమిషనర్, లేకపోవటంతో అంగన్వాడీలు ఆర్ఐ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు ఎ.తిరుపతమ్మ, అచ్చమాంబ, సుబ్బరత్నం, విశ్వవాణి, లక్ష్మి, వెంకటరమణ, బాలమ్మ, నాగమణి, సుజాత, నాగమల్లేశ్వరి, పిఎన్ఎమ్ నాయకులు ఉప్పు మోహనరావు, ఈమని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాలేటి రామారావు పేదలకు సాయం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: మాజి మంత్రి డాక్టర్ పాలేటి రామారావు పేదలకు చీర లను పంపిణీ చేశారు. స్థానిక రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని సిపాయిపేట లోని తమ స్వగృహంలో శుక్రవారం రాత్రి పేద మహిళలకు డాక్టర్ పాలేటి రామారావు చీరలు పంపిణీ చేసి తన ఔధార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకుడు మాచర్ల నాగరాజు-నిర్మల దంపతులు మాట్లాడుతూ డాక్టర్ పాలేటి బలహీన వర్గాల పక్షపాతి అని వారి సంక్షేమానికి తన వంతు పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తారని గుర్తు చేశారు. డాక్టర్ పాలేటి రామారావు పార్టీలకతీతంగా, కులమతాలకు అతీతంగా పేదలకు సాయం చేసే ప్రజా నేత అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డేటా విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి జగనన్న లక్ష్యం

### - నల్లమడుగుల గ్రామం గడపగడపలో ఎమ్మెల్యే బుర్రా మధుసూధనయాదవ్



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం పేదప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన అందిస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధు సూదన యాదవ్ అన్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నల్లమడుగుల సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా నల్లమడుగుల గ్రామంలో గ్రామసర్పంచ్ యస్.రాజమ్మ ఆంథోనీ, యంపిటిసి ముడుమాల రాములమ్మ నారాయణరెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే బుర్రా, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ప్రజాప్రతినిధులు నాయకులకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో కుటుంబానికి ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాలు లబ్దికి సంభందించి కరపత్రాలు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం సంక్షేమ రంగంలో సరికొత్త పథకాలు సృష్టించి అవినీతికి తావులేకుండా దళారీ వ్యవస్థ లేకుండా పారదర్శక పాలన అందిస్తూ సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజల మన్ననలు పొందారని అదేవిధంగా సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ భవనాలు నిర్మించి ప్రభుత్వ సేవలు అందిస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీని ఆదరించి ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సచివాలయం పరిధిలో ఆనికాళ్లపల్లె పంచాయితీ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చెరుకుపల్లె రాధాకృష్ణారెడ్డి బహిష్కరించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూధనయాదవ్, జడ్పీటిసి మేకలశ్రీనివాసులు యాదవ్, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, భైరవకోన, ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్లు సిద్దు రమణారెడ్డి సిద్దు వెంకటరెడ్డి బ్రదర్స్, యం.మొరార్జీ, స్థానిక యంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, సర్పంచులు యస్.ఆర్.ఆంథోనీ, వై.ప్రవీణ్, మండల వైసీపీ అధ్యక్షుడు బి.వెంకటయ్య, జిల్లాకార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డితిరుపతిరెడ్డి,నాయకులు మితికాల గురవయ్య, దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఇండ్లబాలయ్య,బి.రమణయ్య(యూత్ అధ్యక్షుడు), యం.అటేలయ్య, షేక్ హుస్సేన్, బి.బ్రహ్మారెడ్డి, కె.ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పలువురు గ్రామస్థులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కళాశాలను పరిశీలించిన న్యాక్ పీర్ టీం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శుక్ర, శనివారాలు రెండు రోజులు ముగ్గురు సభ్యుల న్యాక్ పీర్ టీం కళాశాలను పరిశీలించారు.



న్యాక్ పీర్ టీం చైర్ పర్సన్ డాక్టర్ అజ్మీర్ సింగ్ మాలిక్ వైస్ ఛాన్సలర్ చౌదరి లాల్ యూనివర్సిటీ, హర్యానా మెంబర్ కో-ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ అజిత్ పాల్ గణితం, స్టాటిస్టిక్స్ విభాగాధిపతి ఉత్తర ప్రదేశ్ కోఆర్డినేట్ మెంబర్‌గా డాక్టర్ కిరణ్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆచార్య యూనివర్సిటీ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ సైన్స్ బెంగళూరు ఈ ముగ్గురు సభ్యులు కళాశాలలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో ప్రత్యేక సమావేశాలు నిర్వ హించి వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఈ సమావేశంలో న్యాక్ పీర్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది సమన్వయంతో పని చేయడం, ఎంతో హర్షణీయమని, విద్యార్థుల క్రమశిక్షణ,వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సంతృప్తి నిచ్చాయని తెలిపారు. న్యాక్ పీర్ టీం పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

చీరాల, మేజర్ న్యూస్: అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వేల్ఫేర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేఖ అన్నారు. స్థానిక సచివాలయంలో శనివారం తమ డిమాండ్లకు



సంబంధించిన వినతి పత్రాన్ని విఆర్‌వో నాగేశ్వరరావుకు అంగన్‌వాడీ కార్యకర్తలు అందజేశారు. ఈ సందర్భంగా రేఖ మాట్లాడుతూ మా సమస్యలను పరిష్కరించమని ప్రభుత్వాన్ని మేము కోరుకుంటుంటే మమ్మల్ని బెధిరించేందుకు మా బాధ్యతలు సచివాలయానికి అప్పగించిందని అన్నారు. గుజరాత్ రాష్ట్రంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రెగ్యులర్ ఉద్యోగస్థులు తీసుకునే స్కేల్ ప్రకారమే అంగన్‌వాడీ కార్యకర్తలకు వర్తిస్తుందని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. మా సమస్యలను ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేసి మా న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హద్దులు మీరొద్దు... అతిగా ప్రవర్తించొద్దు...

### - ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై వైవి రమణయ్య

తాళ్లూరు, మేజర్‌న్యూస్: సుఖసంతోషాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలి అతిగా మద్యం సేవించి, బైక్ సైలెన్సర్లు తీసి భారీగా శబ్దం చేస్తూ బైక్‌లు నడపద్దని సూచించారు. వైన్ షాప్‌లు, రెస్టారెంట్లు ప్రభుత్వం నిర్ణయించిన సమయానికంటే మించిఉండకుడదని హెచ్చరించారు. రోడ్లపై కేకులు కోయడం, పెద్ద శబ్దంతో ఇతురులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం సహించమన్నారు. ప్రతి ఒక్కరు పోలీసుల సూచనలు పాటిస్తు ప్రజలు సహక రించాలి అని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 31 నుంచి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడతామన్నారు. ప్రజలు సంతోషంగా కొత్త సంవత్సరం గడుపుకొవాలని కోరారు.




## సింహ వాహన ప్రతిష్టలో ముత్తుముల

కంభం, మేజర్‌న్యూస్: మండలం లోని రావిపాడు గ్రామం లోని శ్రీభువనేశ్వరిదేవి ఆలయ ఆవర ణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింహ వాహనం ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని స్వామి వార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: యూటిఎఫ్ డైరీ, క్యాలెండర్ తాళ్లూరు మండల విద్యాశాఖ అధికారి జి.సుబ్బ య్య, తాళ్లూరు మండల విద్యాశాఖ అధికారి



సుధాకర్ ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్య క్రమంలో మండల యూటీ ఎఫ్ గౌరవ అధ్యక్షుడు ఐ.హనుమా రెడ్డి, మండల యుటిఎఫ్ అధ్యక్షుడు జే.నాగరాజు, యుటిఎఫ్ జిల్లా మహాసభ ప్రతినిధి జి.కొండయ్య, యుటిఎఫ్ నాయకులు స్వామి దాసు, శ్రీనివాస్, రమణారెడ్డి, నాగిరెడ్డి శివరామరెడ్డి, వెంకటేశ్వర్లు, కాసిం సాహెబ్ పాల్గొన్నారు.

## టిడిపి క్యాలెండర్ ఆవిష్కరణ



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంకు చెందిన న్యాయవాద, టీడీపీ నాయకులు నూతన సంవత్సరా క్యాలెండరు ఆవిష్కరణ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చే నాయుడు చేతులు మీదుగా ఆవిష్కరణ చేశారు. రాబోయేది తెలుగుదేశం మేనని అన్నారని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నం నారాయణ, పూర్ణ, యోగేశ్వరరావు, సుబ్బారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రోటరీక్లబ్ చేయూత

మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎఫర్ట్ ఆఫీస్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారు రాబోయే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వికలాంగులకు వారి కోరికమేరకు బియ్యం, సరుకులు పంపిణి చేయడం జరిగినది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు



మాట్లాడుతూ ఎలాంటి ఆసరా లేనటువంటి వికలాంగులకు కోటేశ్వరరావు, లక్ష్మి కాంతమ్మ, రాజుగారిపాలెం గ్రామం రామ సుబ్బులు, గడ్డం బుడే, గడ్డం సోహెల్, మీరావలి, నాగూర్ షరీఫ్, ఖాజా హుస్సేన్, వలియాభి, సైదాబీ, మస్తాన్వలి, బాజి, పఠాన్ మహమ్మద్ హనీఫ్, హసన్ వలి, శ్రీనివాసరావు, వసుంధర, గుల్లాపల్లి రాణి, మార్టూరు అనువారికి ఒక్కొక్కరికి 10 కేజీ బియ్యం, 1కేజీ కందిపప్పు, 1 కేజీ నూనె, 1కేజీ గోధుమపిండి, 1కేజీ పెద్దుల్లి, సబ్బులు, బిస్కెట్ ప్యాకెట్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, కోశాధికారి చెరుకూరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, పాస్ట్ ప్రెసిడెంట్స్ జాష్టి మోహనరావు, జాష్టి సాంబశివరావు, చెన్నుపాటి బసవరాములు, కొర్రపాటి కాజారావు, షేక్ ఖాజాహుస్సేన్, రావి అంకమ్మ చౌదరి, చెరుకూరి అంజిబాబు, పెంటేల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టర్ రాహుల్‌కు సన్మానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాహుల్ మీనాను శనివారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కళాశాల చైర్మన్, వైసిపి రాష్ట్ర సెక్రటరి డాక్టర్ ఎం.షంషీర్ అలీభేగ్, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీధర్‌లు మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.

## పిడిసిసి బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: పి.డి.సి.సి బ్యాంకు కేంద్ర కార్యాలయం నందు 2024 నూతన సంవత్సర క్యాలెండర్ చైర్ పర్సన్ వై.యం.ప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ ఈ కోటిరెడ్డి, జిఎం కే.రాఘవయ్య, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి

### - బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో శాసనసభ్యులు స్వామి





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించడం జరిగింది. ఈ జగన్మోహన్ రెడ్డి వచ్చి చెప్పా పెట్టకుండా నిరుద్యోగ భృతిని తీసివేశాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఊరు వాడ అదరగొట్టాడు. అతని ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు కొత్తగా పెట్టిన వాలంటీర్లు అప్పటికే ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల లెక్క చూపించి లక్షల ఉద్యోగులు ఇచ్చామని చెప్పుకుంటున్నాడు. ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీ అన్నాడు ఒక్క డీఎస్సీ కూడా వదలలేదు, ఉద్యోగస్తులకు కల్లబొల్లి మాటలు చెప్పాడు. శనివారం ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు, రేపు మన తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో 20 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పిస్తాము, నిరుద్యోగ భృతిని అమలు చేస్తామని శాసనసభ్యులు స్వామి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ స్వామి, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఏ వన్ గ్లోబల్ కాలేజీ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన నూతన సంవత్సరపు క్యాలెండర్, డైరీని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా శనివారం సాయంత్రం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం.షంషీర్ అలీబేగ్, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## జగన్ ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నాశనం

### - వేముల సర్పంచ్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజలు ఆర్థిక వ్యవస్థ ను అల్లకల్లోలం చేసారని వేముల సర్పంచ్ గజ్జెల సుబ్బారెడ్డి అన్నారు. వేములలో శనివారం బాబు గ్యారంటీ భవిష్యత్తు షూరిటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సుబ్బారెడ్డి మాట్లాడితు జగన్ కల్ల బొల్లి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, శేషిరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# పేరం పాపిరెడ్డి చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం

### – ఎస్ఐ వెంకట సైదులు,నగర పంచాయతీ కమీషనర్ డానియల్ జోసఫ్

పొదిలి,మేజర్‌న్యూస్: పేరం పాపిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్ఐ వెంకట సైదులు,నగర పంచాయతీ కమీషన్ డానియల్ జోసఫ్ అన్నారు.పేరం పాపిరెడ్డి చారిటబుల్ ట్రస్టు 10 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భంగా శనివారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన సభలో వారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎస్ఐ వెంకట సైదులు,నగర పంచాయతీ కమీషనర్ డానియల్ జోసఫ్‌లకు పేరం పాపిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం పేరం పాపిరెడ్డి చారిటబుల్ ట్రస్టు 10 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భంగా కేక్ కట్ చేశారు.ఈ సంధర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న కుంచేపల్లి గ్రామ వాలంటీర్ తాల్లూరి శ్యామ్యేల్‌కు రూ.30 వేల చెక్కును అందజేశారు.కార్యక్రమంలో పేరం నాగిరెడ్డి,కొమ్మసాని వెంకటరెడ్డి,తాల్లూరి అశోక్,వరికుంట్ల నాగరాజు,ట్రస్టు సభ్యులు పేరం పాపిరెడ్డి,కామిరెడ్డి నాగార్జునరెడ్డి,బాదం వెంకటేశ్వరరెడ్డి,పేరం రామచంద్రారెడ్డి, శానిటరీ ఇనిస్పెక్టర్ మారుతీరావు,వైకాపా పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,జిల్లా కర్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు,ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్,మాదాలవారిపాఎం సొసైటి అధ్యక్షులు అనికాళ్ళ ఈశ్వరరెడ్డి,కొనకనమిట్ల మండల మాజీ వైకాపా కన్విన్ రాచమర్ల వెంకటరామిరెడ్డి,మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్,ముల్లా జిందాబాష,నగర పంచాయతీ బీసి సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్‌యాదవ్,ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు,అధికార ప్రతినిధి కోగర వెంకట్రావ్,మైనార్టీ నాయకులు ముల్లా హసన్‌వలి,ముల్లా జాకీర్,షేక్ పచ్చాహుస్సేన్,అన్నవరం శ్రీనివాసరెడ్డి,యూత్ నాయకులు యర్మారెడ్డి రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలు నవమోసాలయ్యాయి: నూకసాని

## ఇచ్చింది గోరంతా దోచింది కొండంత

## జగన్‌రెడ్డి హామీల అమలులో 85 శాతం ఫెయిల్ అనే పుస్తక ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన నవరత్నాల హామీల అమలులో ఘోరంగా విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాన బాలాజీ అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో జగన్ పాలన తీరుపై ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి ప్రకాశం జిల్లాకు చేసిన హామీలు ఇచ్చి అమలు చేయకుండా తదితర వివరాలకు సంబంధించిన బుక్లెట్‌ను ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులతో విడుదల చేశారు. 2019 ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేసినటు వంటి పాదయాత్రలో గాని, అనేక సభలు పెట్టి ఇచ్చినటువంటి వాగ్దానాలను ఎన్నికల మేనిఫెస్టో ప్రకటిస్తున్నానని చెప్పడం జరిగిందని అన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని అనేకమైనటువంటి వాగ్దానాలు చెప్పి ప్రజలను నమ్మించి ఓట్లేపించుకొని అధికారంలోకి వచ్చాక ఆ హామీలు పూర్తిగా మరిచారాని అన్నారు. ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీలు వ్యవసాయం, పాడి పరిశ్రమ, నీటిపారుదల, పోర్టులు, బీసీ సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, విద్యుత్, ఆరోగ్యం, మైనింగ్, త్రాగునీరు, ఫ్లోరైడ్ సమస్య, తదితర సమస్యల పరిష్కారం కోసం జగన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా విఫలమయ్యారని ప్రజలను మోసం చేశారని అన్నారు. ప్రకాశం జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టులైన రామతీర్థం ప్రాజెక్టు, గుండ్లకమ్మ ప్రాజెక్టు, వెలుగొండ ప్రాజెక్ట్, రాళ్లపాడు ప్రాజెక్టు, సోమశీలా ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఫ్లోరైడ్ నుంచి కనిగిరి కి విముక్తి కల్పిస్తానని ఫ్లోరైడ్ సమస్య తీర్చలేదు. గ్రానైట్ కార్మికుల కోసం చీమకుర్తిలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మిస్తామని చెప్పారు కానీ కట్టించ లేదు. గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీలకు రాయల్టీ 40శాతం సబ్సిడీ ఇస్తానని చెప్పి, రాయల్టీలో సబ్సిడీ ఇవ్వకపోగా పెంచారు. దివ్యాంగుల సంక్షేమం కోసం వికలాంగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి వాటిని అమలు చేయలేదు. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో 52 నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై మోపిన అదనపు భారం రూ.8,25,549. విద్యుత్ ఛార్జీల భారం రూ.57 వేల కోట్లు మోపారు - అయినా కరెంటు కోతలు. బినామీలకు రూ.2.2లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చాడు-స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పరికరాల కొనుగోళ్లలో రూ.15వేలకోట్ల కమిషన్ తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసింది. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేశారు - అందులో 30వేల మంది ప్రాణాలు పోవడం వల్ల వారి భార్యల మాంగల్యాలు మంటకలిశాయి. ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్ప కూల్చి 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీశాడు. నవ రత్నాల పేరుతో నవమోసాలు చేస్తున్నాడు. అమ్మ ఒడికి రూ.13వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70వేలు కొట్టేస్తు న్నాడు. డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చి పెట్రోల్, ట్యాక్స్ లు, పోలీసు జరిమానాలతో లక్ష కొట్టేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్ళించారు. అన్న క్యాంటీన్, పసుపు-కుంకుమ, నిరుద్యోగభృతి, పండుగ కానుకలు లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. 14లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కాజేస్తున్నాడు. విశాఖలోనే రూ.40 వేల కోట్ల భూములు కబ్జా. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10శాతం రిజర్వేషన్ కోతకోసి 16, 800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశాడు. 5 శాతం కాపు రిజర్వేషన్లు రద్దు చేశాడు. విదేశీ విద్యను నీరుగా ర్చారు. రంజాన్‌తోఫా రద్దు చేశారు. జీవో నెం.3ని రక్షించకుండా ఎస్టీలకు ద్రోహం చేశాడు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు - ప్రత్యేకహెూదాపై మడమ తిప్పాడు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తున్నారు. తన దోపిడీని ఎదుటి వారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్‌రెడ్డి న్యైజం. ఈ పత్రికా సమావేశ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి పొదిలి శ్రీనివాసరావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాలూరి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శులు కేసన శేషమ్మ, గంగవరపు పద్మావతి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గవదగట్ల హరికృష్ణ పాల్గొన్నారు.

## నేడు మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 4 గంటలకు రామ్ నగర్ రెండో లైన్‌లో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. రాత్రి 11.30కి ఒంగోలులో లాయరు పేటలోని శ్రీ సాయిబాబా దేవస్థానంలో 2024 నూతన సంవత్సర సందర్భంగా జరుగు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. 1వ తేదీన ఉదయం 8 రామ్ నగర్ 2వ లైనులో మాగుంట కార్యాలయంలో మాగుంట అభిమానులు నిర్వహించు 2024 నూతన సంవత్సరవ వేడుకలో పాల్గొంటారు. 10.30కి రైల్వే స్టేషన్‌లో మల్దా టౌన్ - బెంగళూరు నూతన అమృత్ భారత్ రైల్ స్వాగత కార్యక్రమంలో పాల్గొంటారు. 11గంటలకు మాగుంట కార్యాలయంలో మాగుంట అభిమానులు నిర్వహించు 2024 నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు కబాడీపాలెంలోని కమ్యూనిటీ హాల్లో జిమ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను శనివారం ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం బృంద సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అధ్యక్షులు శ్రీనివాసచారి కలెక్టర్‌కి బొక్కే అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లారు. శిల్పుల వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీనివల్ల దారు శిల్పుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వారిలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి, జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి సుతారం శ్రీనివాసులు, కార్యదర్శి ఫణిదపు సుధా కర్, రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట బ్రహ్మేంద్ర కుమార్, దారుశిలపి ఆదిమూల ఈశ్వరాచారి, రాష్ట్ర కార్యదర్శిపొన్నపల్లి బ్రహ్మానందంలు ఉన్నారు.

## సోమవారం కలెక్టరేట్ 'స్పందన' తాత్కాలికంగా రద్దు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని వచ్చే సోమవారం, అనగా 2024 జనవరి ఒకటో తేదీన తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా స్పందన విభాగ సూపరింటెండెంట్ డి.నాగజ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని, జిల్లాలోని దూరప్రాంత ప్రజలెవరూ ఒంగోలుకు రావద్దని ఆమె సూచించారు.





## టిడిపికి పట్టం కట్టాలి

-జగన్‌రెడ్డిని గద్దె దించాలి
-చంద్రబాబుతోనే మన భవిష్యత్తుకు గ్యారెంటీ
-పాదర్తిలో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: టిడిపికి పట్టం కట్టి, జగన్‌రెడ్డిని గద్దెదించాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని కొత్తపట్నం మండల పరిధిలోని పాదర్తి గ్రామంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక సమస్యలపై అక్కడ మహిళలతో మాట్లాడారు. రాబోయేది టిడిపి ప్రభుత్వమే,ఎవ్వరు అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. వైసిపీ పాలనలో ప్రజలకు వరిగిందేమి లేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ద్వారా బాకుల శ్రీనివాసులరెడ్డి, మూగ పోలరాజు, మేకల జక్రయ్య, గ్యానం సుబ్బారావు, దాసరి పోలయ్య, జంపాణి రామచంద్రగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





ఒంగోలు, మేజర్‌న్యూస్ :
నేటి దిన పత్రిక సూర్య 2024 నూతన క్యాలెండర్‌ను శనివారం ప్రకాశం భవనంలో పలు ఉద్యోగ సంఘ నేతలు ఆవిష్కరించారు. ముందుగా జలవనరుల శాఖ కార్యాయలంలో ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయ భాను ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.జీ రవి కుమార్ క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. అనంతరం విద్యాశాఖ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు రిపోర్టర్ వి. కోటయ్య, వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పాత మార్కెట్ సెంటర్‌లో గల సెయింట్ థెరిస్సా ఎలిమెంటరీ స్కూల్ లో (1-5)వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా 6వ డివిజన్ కార్పొరేటర్ చల్లా తిరుమల రావు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారూ. ఆర్‌సియం యుత్ నీలంపాలెం సభ్యులు, టీచర్లు విద్యార్థులు, కరుణాకర్, కమలాకర్ యూత్ అధ్యక్షులు పి.బాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వాముల ఇరుముడి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు గ్రామపంచాయతీ లోని ముక్కువారిపల్లి ఆంజనేయస్వామి గుడి దగ్గర వేములపాడు పరిసర ప్రాంత అయ్యప్ప స్వాములు మాలాధారణ ఇరుముడి కార్యక్రమం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. ఈ



సందర్భంగా వచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను, అల్పాహార విందును కమిటీ వారు, దాతలు ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి మాలదారులు భజనలతో ఊరేగింపుగా శబరిమలైకి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హనుమంతపురం సర్పంచ్ సాని కొమ్ము మధుసూదన్ రెడ్డి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సచివాలయన కన్వీనర్ మది తిరపతి యాదవ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చక్కా రామకృష్ణ, మాలపాటి వెంకటయ్య, నందనవనం వైసిపి కన్వీనర్ సూరిశెట్టి, నారాయణస్వామి, వెంకట నారాయణ, శ్రీను, సానికొమ్ము కాశిరెడ్డి, మాలపాటి బలరాం, గ్రామస్తులు చుట్టూ పరిసర ప్రాంత ప్రజానీకం పాల్గొనడం జరిగింది.

## రైట్ హాస్పటల్‌చే ఉచిత వైద్య శిబిరం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: పోలేరమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రైట్ నెట్‌వర్క్ హాస్పటల్ వారు ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని వారికి




ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కల్పించేందుకు రైట్ హాస్పటల్ వారు ఉచిత వైద్య శిభిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సాంబశివరావు, నాగూర్‌బాబులు మాట్లాడుతూ సుమారు 110 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశామన్నారు. మార్చి 8వ తేది మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ రైట్ హాస్పటల్‌లో ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి, రాయితీపై మందులు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శివ తదితర వైద్య సిబ్బంది ఉన్నారు

## కేంద్ర ప్రభుత్వాలపై అవగాహన

కురిచేడు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు గురించి తెలియ చేయడం జరిగినది. లబ్దిదారులతో మాట్లాడడం జరిగింది. ఎంపిడిఓ, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, కార్యక్రమం నిర్వాహకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, ఇతర శాఖల మండల, గ్రామ అధికారులు, వాలంటీర్స్, ప్రజలు పాల్గొన్నారు.



# ఎపి పాస్టర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ఆవిర్భావ సభ






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎపి పాస్టర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ సభ శనివారం కల్వరి చిగురు చర్చ్ గద్దలగుంట, ఒంగోలు, ప్రకాశంజిల్లా నందు జరిగినది. ఈ సభకు పాస్టర్ కలతోటి బాబురావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి యూనియన్, అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కలతోటి బాబురావు అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ గత ప్రభుత్వాలు క్రైస్తవులు, క్రైస్తవ నాయకులపై, చర్చిలపై జరిగిన దాడులను ఏమాత్రం అరికట్టలేకపోయారని క్రైస్తవులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారు అన్నారు. స్టేట్ క్రిష్టియన్ మైనారిటీ కార్పొరేషన్ వలన క్రైస్తవులకు ఏమాత్రం ప్రయోజనం జరగలేదని తెలయజేశారు. రాబోయే ఎన్నికలల్లో క్రైస్తవ సమాజం అంతా ఏకమై క్రైస్తవులకు సానుకూలత కలిగిన రాజకీయ పార్టీకు మాత్రేమే ఓటు వేయాలని తెలియజేశారు. క్రైస్తవులు అంతా ఐక్యంగా సాగాలని తెలియజేశారు. కాటి జాన్పెన్ని మాట్లాడుతూ పాస్టర్స్కు ఇస్తామన్న గౌరవ వేతనాన్ని పూర్తి స్థాయిలో అమలుపరచలేదని రాజ్యాంగం ప్రకారం రావలసిన హక్కులను కాలరాశారని తెలియజేశారు. పేరం భర్నబాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న క్రైస్తవ యూనియన్లు అన్ని ఏకతాటిమీదకు వచ్చి ఈ మూడు నెలలు పనిచేయాలని ప్రార్థించాలని తెలియజేశారు. కలతోటి బాబూరావు రాష్ట్ర అధ్యక్షులుగా, పేరం శ్రీనివాసరావు (భర్నబాన్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, చెల్లి అశోక్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, కాటి జాన్పెన్ని రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా, కలతోటి ఉదయ్ దాసు రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. ఈ సభ ఈ పది డిమాండ్లను నేరవేర్చిన వారికి మాత్రమే రాబోయే ఎన్నికలల్లో మద్దతు తెలియజేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. రాజ్యంగ చట్టసభలలో క్రైస్తవ నాయకులకు ప్రత్యేక ప్రాధాన్యత, క్రైస్తవ హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం రూపకల్పన, ప్రతి అసెంబ్లీ నియోకవర్గంలో క్రైస్తవ భవనం ఏర్పాటు, క్రైస్తవ స్మశాన వాటికలు ఏర్పాటు పునరుద్ధరనకు ప్రత్యేక బడ్జెట్టు కేటాయింపు, చర్చి నిర్మాణానికి నిబంధనలు సరళీకరణ, ప్రత్యేక బడ్జెట్టు కేటాయింపు, పాస్టర్ల గౌరవ వేతనమును సామాజిక వేతనముగా మార్చుట, పాస్టర్లకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు మంజూరుచేయుట, సభలు, సమావేశాలకు ఉచిత అనుమతి తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు.

## మధుబాబుకు తేళ్ళ రాంబాబు అభినందనలు

చీరాల, మేజర్ న్యూస్: ప్రొఫెసర్ కె మధుబాబు ఐఇఏ సదస్సులో బెస్ట్ పేపర్ మెరిట్ అవార్డును కైవసం చేసుకోవడం పట్ల తేళ్ల రాంబాబు అభినందనలు



తెలిపారు. స్థానిక విజయనగర్‌కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో శనివారం తేళ్ల రాంబాబుతో కలిసి మధుబాబు విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తేళ్ళ రాంబాబు మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఎకనామిక్స్ డిపార్ట్ మెంట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కె మధుబాబు ఈ అవార్డును అందుకోవడం హర్షణీయమని కొనియాడారు. ఇలాంటి అవార్డులను మరెన్నింటినో మధుబాబు అందుకోవాలని దేవున్ని కోరుతున్నానని తేళ్ళ రాంబాబు ఆకాంక్షించారు.

## 23 అంశాలకు కౌన్సిల్ సభ్యుల ఏకగ్రీవ ఆమోదం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః పట్టణంలో చేసిన పనులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుందని వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 20వ వార్డు కౌన్సిలరు గంగిరెడ్డి ఇందిర మున్సిపల్ కమిషనర్ షేక్ పజులుల్లాను కోరారు. మున్సిపల్ కమిషనర్ సమాదాన మిస్తూ బిల్లులు చెల్లించే విషయంలో ప్రభుత్వంలో నిధులు ఉంటే వెంటనే చెల్లిస్తారని, లేకుంటే రెండు రోజులు, రెండు నెలలు, రెండు సంవత్సరాలైన



పట్టవచ్చునని, అది మన చేతుల్లో లేదని మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్లుకు తెలియజేశారు. చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. మొత్తం 23 అంశాలతో కూడిన ఏజెండాను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. చీమకుర్తి పట్టణంలో మున్సిపల్ కార్మికులు చేపటుతున్న సమ్మెపై చర్చించారు. కౌన్సిల్ సమావేశంలో ఏజెండాను ఆర్.ఐ.మురళి చదివి వినిపించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజరు పి.పోతురాజు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షను సభ్యులు, మున్సిపల్ ఇంజనీర్, శానిటరీ ఇన్‌స్పెక్టరు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నియోజకవర్గ పరిధిలోని పలువురు బాధితులకు మంజూరైన రూ.12 లక్షల 21 వెయ్యి రూపాయల చెక్కులను గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు పంపిణీ చేశారు. శనివారం మార్కాపురం, జవహర్ నగర్లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో బాధితులకు ఎమ్మెల్యే అన్నా చెక్కులు పంపిణీ చేశారు. అర్ధవీడు మండలం యాచవరం గ్రామానికి చెందిన పరిమళ్ళ రమేష్‌కు రూ.3 లక్షలు, చిన్న కందుకూరుకు వల్లెల వెంకట రామిరెడ్డికి రూ.4లక్షలు, రాచెర్లకు చెందిన కె.రామిరెడ్డికి రూ.16.వేలు,



ఆకవీడుకు చెందిన లక్ష్మనాచారికి రూ1.20 లక్షలు, కొమరోలు మండలం పుల్లారెడ్డి పల్లికి చెందిన సర్ణు జయరామిరెడ్డి రూ.3 లక్షలు, గిద్దలూరు మండలం సురేపల్లి గ్రామానికి చెందిన గోంటూ పెద్ద సుబ్బారెడ్డికి రూ.85 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అన్నా అందచేశారు. ఈ సందర్భంగా బాధితులు ముఖ్య మంత్రి జగనన్నకు, ఎమ్మెల్యే అన్నాకు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్యకార్మికుల ఆందోళన

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గత ఐదు రోజులుగా పారిశుధ్య కార్మికులు సెమ్మె చేస్తుండంటంతో చీమకుర్తిలో చెత్త పేరుకుపోయింది. దీంతో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు పట్టణంలో చెత్తను తొలగించేందకు సిద్దమయ్యారు. దీంతో చీమకుర్తి పోలీసు స్టేషన్‌లో ఎస్.ఐ.జి.రామిరెడ్డితో పట్టణంలో చెత్తను తొలగించేందుకు సమ్మె చేస్తున్న కార్మికులు అడ్డుపడతారనే విషయంపై మున్సిపల్ కమిషనర్ స్థానిక ఎస్.ఐ.రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పోలీసుల సహాయాన్ని కోరారు. అప్పటికే సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఎలాగైనా చీమకుర్తిలో పేరుకొనిపోయిన చెత్తను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ప్రణాళికను సిద్దం చేసుకున్నారు. దీంతో శనివారం రాత్రి ఎస్.ఐ.జి.రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, శానిటరీ ఇన్‌స్పెక్టరు కరుణ, సచివాలయ సిబ్బంది, పోలీసులు ఆధ్వర్యంలో చెత్తతీసుకెళ్లే వాహనంతో బస్టాండ్ సెంటర్‌కు చేరుకొనే సరికి వాహనాన్ని అడ్డుకొని చెత్తను ఎత్తటానికి వీలులేదని సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులు ఆగ్రహం వక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు ఎస్.ఐ.జి.రామిరెడ్డి పారిశుద్ధ్య కార్మికులకు ఎంత నచ్చజెప్పినా సమ్మెచేస్తున్న పారిశుధ్య కార్మికులు వినకపోవటం, ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు. దీంతో మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, ఎస్.జి.రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది వెనుతిరిగి వెళ్లిపోయారు. సమ్మెకు మద్దతుగా సిఐటియు నాయకులు కాలం సుబ్బారావు, పూసపాటి వెంకట్రావు, టిడిపి నాయకుడు కందిమళ్ల గంగాధర్ మద్దతు తెలిపారు.